

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 3 అక్టోబర్ 2024 19 పేజీలు




## నేటి నుండి శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**సూర్య వేములవాడ**



శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీరాజ రాజేశ్వర స్వామి ఆలయంలో నేడు గురువారము నుండి 12వ తేదీ శనివారము వరకు (10) రోజులు శ్రీదేవీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నారు. బుధవారము రోజు ఉద యం.గం.9.00ని.లకు మూలానక్షత్ర పుస్తక రూపిణి మహాసరస్వతి పూజ, గురువారము దుర్గాష్టమి సందర్భముగా ఉదయం గం 8.30ని. ల నుండి చండీ అమ్మవారి వద్ద శ్రీచండీకలశ ప్రతిష్ట (మిగతా 2లో)

# ఒక్కేసి.. పువ్వేసి.. చందమామ..

- ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు
- ఊరు వాడ ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఒక్కేసి... పువ్వేసి చందమామ అంటూ మహిళలు పాట పాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. బతుకమ్మ పండుగలో భాగంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు ప్రారంభమయ్యాయి.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పూల పండుగ ఎంగిలిపూల బతుకమ్మ పండుగను బుధవారం మహిళలు, చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు. పూలతో దేవుళ్ళను పూజించే సంస్కృతినీ తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మను ఆరాధిస్తారు. తీరొక్క పూల తో రంగు రంగులతో అలంకరించిన బతుకమ్మలను పేర్చి లక్ష్మీదేవి గౌరమ్మను పూజించి ఆడుతూ పాడారు. మహిళలు, చిన్నారులు డిజే పాటలతో, కొలాటాలతో ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా బతుకమ్మ పండుగ జరుపుకున్నారు.





# గుప్పుమంటున్నా గుడుంబా

- కిరాణా దుకాణల్లో నల్ల బెల్లం విక్రయాలు
- పల్లెల్లో గుడుంబా బట్టీలు
- విక్రయదారులపైనే అధికారుల ప్రతాపం
- సరఫరా చేస్తున్న వారిని పట్టించుకోని వైనం

**సూర్య మెట్‌పల్లి:-**



పల్లెల్లో గుడుంబా మళ్ళీ గుప్పు మంటోంది. కొన్ని రోజులు గుడుంబా నియంత్రణ జరిగిన మళ్లీ గుడుంబా అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగు తున్నాయి. మారుమూల ప్రాంతాలను అడ్డాగా చేసుకొని గుడుంబా తయారీని కొనసాగిస్తున్నారు.? అధికారులు అప్పుడప్పుడు దాడులు చేపడుతున్న తనిఖీల్లో పట్టుబడుతున్నా దందామాత్రం ఆగడం లేదు. ఎక్సైజ్ పరిధిలోని కోరుట్ల,మెట్‌పల్లి, కథలాపూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల పరిధిలోని గిరిజన, అటవీ ప్రాంతాల్లో గుడుంబాను తయారు చేస్తున్నారు. తక్కువ ధరకే ఎక్కువ మత్తు రావడంతో ప్రజలు గుడుంబా కు బానిసలుగా మారుతున్నారు. 2లో

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం

# పోషణ్ మహా 24ను కట్టుదిట్టంగా అమలు

- రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు

**సూర్య మంథని**

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం పోషణ్ మహా 24 ను కట్టుది ట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంథనిలోని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన పోషన్ మహా 2024 ముగింపు కార్యక్రమంలో (మిగతా 2లో)



# ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

**సూర్య, వీణవంక**

ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన బొల్లం దేవేందర్ రెడ్డి (27) హుజురాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఉద్యోగం వచ్చినప్పటికి తనకింకా పెళ్లి కావడం లేదని, పెళ్లి సంబంధాలు రావడం లేదని, జీవితంలో ఇక పెళ్లి కాలేదేమోనని మానసికంగా కృంగిపోయి, (మిగతా 2లో)



# ఆరోగ్యవంతమైన పిల్లల కోసం పోషణ్ మహా 24 ను కట్టుదిట్టంగా అమలు

**(మొదటి పేజీ తరువాయి)**

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంత్రి డి. శ్రీధర్ బాబు పాల్గొన్నారు. పోషన్ మహా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతం, మొదలగు కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పుట్టిన పిల్లల నుంచి 6 సంవత్సరాల వయసు వరకు మంచి పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్య వంతమైన పిల్లలు తయారవుతారని అన్నారు. పిల్లలకు మంచి పోషకాలు అందించాలని లక్ష్యంతో భారత ప్రభుత్వం పోషణ్ మహా-24 కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. జిల్లాలోని అర్బన్ గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ మహిళలకు సేవలు అందిస్తున్న అంగన్వాడి టీచర్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నా ని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాల అమలులో అంగన్వాడి టీచర్లు సహాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారని మంత్రి తెలిపారు. కరోనా సమయంలో దేశమంతా లాక్ డౌన్ నిర్వహించినప్పటికీ క్షేత్రస్థాయిలో కరోనా మహామ్మారి , దీని పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారని తెలిపారు. రాబోయే రోజులలో అంగన్వాడీ టీచర్లకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు. ఐసిడిఎస్ లో జిల్లాలో ఎక్కడైనా



అంగన్వాడీ టీచర్లు, సహాయకుల పోస్టులు ఖాళీ ఉంటే వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అంగన్వాడి భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం నాణ్యతలో ఎక్కడా లోపం జరగవద్దని, అందరికీ పౌష్టికాహారం సమగ్రంగా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సిడిపిఓ లను ఆదేశించారు. అంగన్వాడీ టీచర్లకు, సహాయకుల ఆరోగ్య పరిస్థితులు చెక్ చేసేందుకు మెడికల్ క్యాంపు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ ను కోరారు. పౌష్టికాహారం ప్రాముఖ్యత పై సదస్సుల నిర్వహణ, ఎటువంటి ఆహారంలో ఏ పోషకాలు ఉంటాయి, పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాల పై విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలు పూర్వ విద్యా కేంద్రాలుగా మారుతున్నాయని, కర దీపిక, ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు ఆట పాటలతో బోధన అందించాలని అన్నారు. ప్రతి రోజు అంగన్ వాడి కేంద్రాలలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం బోధన జరగాలని అన్నారు.ప్రతి బుధవారం పోషక లోపం ఉన్న పిల్లల తల్లి తండ్రులతో పిల్లలకు అందించాల్సిన పోషకాహారం, పాటించాల్సిన శుభ్రత పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లల జాబితా ఉంటే సేకరించి సమర్పించాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, ప్రతి పిల్లవాడి ఎత్తు, బరువు పరిశీలించి సరైన వివరాలు నమోదు చేయాలని, పోషక లోపాలు ఉన్న పిల్లలకు బాలామృతం తప్పనిసరిగా అందజేయాలని కలెక్టర్ అంగన్ వాడి టీచర్లకు సూచించారు. గర్భిణీ స్త్రీలకు అనేమియా ఉంటే అవసరమైన పోషకాహారం, మందులు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విలోచవరం అంగన్వాడీ సెంటర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ తా హీ సేవ పోస్టర్ ను విడుదలచేసారు. ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్ , జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓ లు, అంగన్ వాడి టీచర్లు, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుప్పుమంటున్నా గుడుంబా

**(మొదటి పేజీ తరువాయి)**

కోరుట్ల,మెట్‌పల్లి, కథలాపూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలలలో నల్లబెల్లం అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ఆయా మండలాల పరిధిలోని కిరాణా షాపుల్లో నల్ల బెల్లం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.దానికి తోడు అత్యాశతో గుడుంబా తయారీలో స్పిరిట్ ద్రావణం, జీడిగింజల మిశ్రమం, యూరియా, నల్లచెక్క లాంటి ప్రమాదకర ఘాటు పదార్థాలను కలపడంతో ప్రజల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా ప్రాణప్రాయ స్థితిలోకి నెట్టి వేస్తుంది.ఇంత జరుగుతున్నా గుడుంబా నియంత్రణ, నల్ల బెల్లం విక్రయాలు అరికట్టేందుకు మాత్రం అధికారులు చర్యలు తీసుకోవడం లేదని బహిరంగంగానే చెబుతున్నారు.

**పల్లెల్లో తయారీ....పట్టణాల్లో అమ్మకాలు..**

పల్లెల్లో గుట్టుచప్పుడు కాకుండా గుడుంబాను పలువురు తయారు చేస్తున్నారు. సమీప ప్రాంతాల్లోని పట్టణాలకు తరలించి విక్రయాలు జరుపుతున్నారు. పట్టణాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న ఏజెంట్ల ద్వారా గుడుంబా విక్రయాలు చేస్తున్నారు. పలు గ్రామాల నుంచి నిత్యం వందల లీటర్ల గుడుంబాను పట్టణాలకు తరలిస్తున్నారు. గతంలో విడిగా గుడుంబా విక్రయాలు జరగగా ప్రస్తుతం మాత్రం ప్యాకెట్లలో నింపి విక్రయాలు జరుపుతున్నారు.

**విక్రయదారులపైనే అధికారుల ప్రతాపం..**

నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లోని పల్లెల్లో గుడుంబా విచ్చల విడిగా తయారు చేస్తున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదని. కేవలం దానిని కొనుగోలు చేసి పొట్టకూటి కోసం విక్రయిస్తున్న వారి పై మాత్రమే కేసులు నమోదు చేస్తూ, బైండోవర్ ల పేరుతో అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని. గుడుంబా తయారీ దారులను నియంత్రించాకుండా, విక్రయదారులపై తమ ప్రతాపం చూపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడుంబా తయారీ ని పూర్తిగా నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

**సరఫరా చేస్తున్న వారిని పట్టించుకోని అధికారులు..**

నిషేధిత గుడుంబా ఆయా మండలాల అటవీ ప్రాంతం నుండి లీటర్ల కొద్దీ విక్రయదారులకు నిర్వాహకులు సరఫరా చేస్తున్న ఎక్సైజ్ అధికారులు మాత్రం వారిని పట్టించుకోవడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. కొందరు గుడుంబా తయారీ దారులు వేకువజామున, రాత్రి వేళల్లో ఎస్సారెస్పీ కెనాల్ వెంబడి, అటవీ ప్రాంతాల్లోనుండి గుట్టుచప్పుడు కాకుండా సరఫరా చేస్తున్నారని వారికి ఎక్సైజ్ కార్యాలయంలోని కొందరు సిబ్బంది సహకరిస్తూ అధికారుల దాడుల విషయం చేరవేస్తూ అలర్ట్ చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా నియంత్రించవలసిన వారే సహకరిస్తున్నట్లు తెలుస్తుంది...

# కార్మికులందరికీ కంటి పరీక్షలు చేయండి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. స్వచ్ఛతా హి సేవా వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని మున్సిపాలిటీ, పంచాయతీల్లో పనిచేసే సుమారు 3000 మంది పారిశుద్ధ్య కార్మికులందరికీ కంటి పరీక్షలు చేయించాలన్నారు. అనంతరం స్క్రీనింగ్ రూమ్ పరిశీలించి డీఎంహెచ్ఓ సుజాత, ఇన్చార్జి ఆర్ఎంఓ నవీనను పలు



వివరాలు అడిగి తెలుసుకున్నారు.తర్వాత క్యాటరాక్ట్ ఆపరేషన్లు చేయించుకునేందుకు వచ్చిన పారిశుద్ధ్య కార్మికులతో కలెక్టర్ మాట్లాడారు. కంటి చూపు మెరుగయ్యేందుకు ఈ ఆపరేషన్ చేస్తారని.. మీ తోటి కార్మికులకు కూడా దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లావ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు డీఎంహెచ్ వో తెలిపారు. ఇప్పటికే 600 మందికి స్క్రీనింగ్ నిర్వహించామని.. కంటి సమస్యలతో బాధపడుతున్న 20 మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ అజయ్ కుమార్, ఆస్పత్రి సూపరిటెండెంట్ వీరారెడ్డి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిదా, ఆప్తమాలజిస్ట్ నలిని జయంతి, డాక్టర్ చంద్రశేఖర్ , అధికారులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

**(మొదటి పేజీ తరువాయి)**

జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి గడ్డి మందు తాగాడు. గమనించిన బంధువులు వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం అశ్విని ఆసుపత్రి ఎల్లారెడ్డిపేటకు తీసుకొని వెళ్లారు. దేవేందర్ రెడ్డి చికిత్స పొందుతూ బుధవారం చనిపోయాడని మృతుని తండ్రి బొల్లం సంపత్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

# నేటి నుండి శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**(మొదటి పేజీ తరువాయి)**

చండీ సప్త శతీ హవనము, రాత్రి గం.8.00నిల నుండి శ్రీమహిషాసురమర్దినీ అమ్మవారికి మహాపూజ జరుగును. శుక్రవారము రోజున ఉదయం గం.11.05ని.లకు పూర్ణాహుతి,బలిహరణ రాత్రి గం.8.30నిల నుండి అమ్మవారికి ధర్మగుండము నందు తెప్పోత్సవము జరుగును. శనివారము రోజు విజయదశమి (దసరా) సందర్భముగా ఉ.గం.10.45 ని.లకు ఆయుధపూజ విజయదశమి సందర్భముగా సాయంత్రం గం. 5.00 ని.ల నుండి శ్రీ స్వామివారి పెద్దసేవ (అంబారీ సేవ)శ్రీ స్వామివారి అమ్మవార్ల శమీపూజ అపరాజిత పూజ జరుగును. శ్రీ దేవీనవరాత్రి ఉత్సవాలసందర్భముగా ప్రతి నిత్యం సాయంత్రం గం.4.00 లకు శ్రీమత్ దేవీభా గవత పురాణము ప్రవచనము జరుగును.శ్రీదేవీ నవరాత్రోత్సవముల సందర్భముగా శ్రీ స్వామి వారి నిత్యకళ్యాణము, మహాలింగార్చన నిర్వ హించబడదని ఆలయ ఈవో పేర్కొన్నారు.



# బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



తొలిరోజు రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ శోభ ఉట్టిపడింది. బతుకమ్మ పండుగలో మొదటిరోజైన ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు ఆహ్లాదంగా సాగుతున్నాయి. శ్రీ భవానీశంకర దేవాలయములో మహిళా భక్తులచే ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వైభవంగా జరిగినాయి.

**దేశానికి జాతిపిత మహాత్మ గాంధీ**

# తెలంగాణకు జాతిపిత కేసీఆర్

**- మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంతసురేష్**

**సూర్య జగిత్యాల**



దేశానికి జాతిపిత మహాత్మాగాంధీ తెలంగాణకు జాతిపిత కేసిఆర్ అని జగిత్యాల మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. బుధవారం మహాత్మగాంధీ జయంతిని పురస్కరిం చుకొని జగిత్యాల పట్టణంలోని 40వ వార్డ్ పురాణిపేట్ లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ అనుసరించిన శాంతి, అహింస మార్గాల ద్వారానే రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని గర్వంగా చెప్పుకోవచ్చు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ హయంలోనే గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి ఫలితం దక్కిందని, కానీ ఇప్పటి ప్రభుత్వం దానికి పూర్తి భిన్నంగా వారి ఆశయాలకు నీరుకారుస్తూ కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆవారి శివకేసరి బాబు,మేక పద్మావతి పవన్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,ఉపాధ్యక్షులు వొల్లెం మల్లేశం,మైనార్టీ నాయకులు రిజ్వాన్, ఎత్తేమద్,పట్టణ నాయకులు గాజుల శ్రీనివాస్, వనమాల నిరంజన్, కోరుక ంటి రాము,పెండెం గంగాధర్,యూత్ ఉపాధ్య క్షుడు ప్రణయ్,సెక్రటరీ నీలి ప్రతాప్,యూత్ నాయకులు భగవాన్ రాజ్,మణి,దినేష్,వినయ్,పిన్ను,వైశ్య సంఘం అధ్యక్షుడు నవీన్, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన బతుకమ్మ పండుగ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లోని శ్రీ లక్ష్మీ నరసింహ వెంకటేశ్వర ఆలయం వద్ద బహుజన బతుకమ్మ పండుగ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ బహుజన బతుకమ్మ నిర్వహణ కమిటీ కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహిళపై జరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ స్త్రీలు గౌరవంగా జీవించే హక్కును చాటి చెబుతూ ఈనెల ఏడో తారీఖున హుస్నాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన బతుకమ్మ పండుగను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రరవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎన్నో సంవత్సరాల నుంచి బహుజనల కోసము ఎన్నో పోరాటాలు త్యాగాలను చేసిన బహుజన ప్రజా గొంతుక శ్రీమతి విమలక్క ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని హుస్నాబాద్ నియోజకవర్గంలోని మహిళ లందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని తెలంగాణ మహిళలకు బతుకమ్మ పండుగ ఎంతో ఇష్టమని మహిళల ఆత్మగౌరవాన్ని చాటే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. నేడు సమాజంలో మహిళపై జరుగుతున్న అత్యాచారాలను వివక్షతను రూపుమాపటానికి బహుజన మహిళలంతా కూడా ముందుకు రావాలని బహుజనవాదంని వినిపించే ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, సుంద రగిరి గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఎనగందుల లక్ష్మణ్ బాకం సంపత్, జీల సంపత్, వంతడుపుల బిక్షపతి తులాయిల సుధా కర్, ఎనగందుల శివ, కక్కెర్ల వెంకటేశ్వర్లు తో పాటు బహుజన బతుకమ్మ నిర్వహణ కమిటీ నియోజకవర్గ సభ్యులు ఇల్లందుల లక్ష్మణ్ బత్తుల రవి దండే లక్ష్మి కోడూరి శ్రీదేవి మెతుకు కొమురయ్య అనగోని రమేష్ వంతడుపుల రాజు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా పండుగలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బతుకమ్మ, దసరా పండుగల సంధర్భంగా ప్రయాణీకుల సౌకర్యార్థం జేబీఎస్ నుండి కరీంనగర్‌కు 810, కరీంనగర్ నుండి జేబీఎస్‌కు 850 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని కరీంనగర్ రీజియన్‌రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత ఒక ప్రకటనలో తెలిపారు. తేది: 10.10.2024 రోజున బతుకమ్మ, తేది: 12.10.2024 రోజున దసరా పండగలను పురస్కరించుకొని జేబీఎస్ నుండి కరీంనగర్‌కు, కరీంనగర్ నుండి జేబీఎస్‌కు ప్రయాణించు ప్రయాణీకుల సౌకర్యార్థమై ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులలో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించడమైనది. ఇందుకు గాను మా వెబ్సైట్ www.tsrtconline.in/www.tgsrtcbus.in/oprs-web ను సందర్శించి ముందుగా టికెట్లను రిజర్వు చేసుకోవలసిందిగా కోరనైనది. ప్రయాణీకులు ఇట్టి ప్రత్యేక బస్సు సౌకర్యమును వినియోగించుకొని తమ ప్రయాణమును సుఖవంతము చేసుకోవలని కోరారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం

**సూర్య జమ్మికుంట**



స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి మున్సిపల్ ఛైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ అయాజ్‌లు ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోన సమయంలోను, ప్రతిరోజు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పట్టణ ఆభివృద్ధికి తోడ్పడే వారిలో ముఖ్యమైన పాత్ర పోషించేది పారిశుధ్య కార్మికులు అన్నారు. పట్టణానికి చెందిన ప్రతి ఒక్కరు ప్రతి రోజు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం పట్టణంలోని శివాలయంలో శ్రమదానం నిర్వ హించి, సివిల్ హాస్పిటల్ ఏరియాలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ర్యాలీ

**సూర్య కరీంనగర్ టౌన్**




హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాంధీజీ 155 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీజీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాటాడుతూ "పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత, ప్లాస్టిక్ సంచులను నిషేధిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం" అనే నినాదంతో ముదిరించిన వాల్ పోస్టర్లు, కార పత్రాలు రిలీజ్ చేసి దాని తరువాత స్వచ్ఛభారత్ ర్యాలీని గాంధి రోడ్ నుండి శనివారం మార్కెట్ వరకు స్వచ్ఛభారత్ నినాదాలు ఇస్తూ ప్రతి ఒక్కరికి కరపత్రాలను పంపిణీ చేస్తూ స్వచ్ఛభారత్ యొక్క లక్ష్యం నెరవేరడానికి మనమందరం భాగస్వామ్యం కావాలని తెలియజేస్తూ ర్యాలీని కొనసాగించడం జరిగింది, తద్వారా గాంధీ కలలు కన్న అటువంటి స్వచ్ఛభారత్ సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్, కోశాధికారి తడుపునూరి తిరుపతి, కొండ లక్ష్మణ్ బాబు,మనోజ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### బతుకమ్మ పండుగను
## మహిళలు ఆనందోత్సహాల మధ్య జరుపుకోవాలి

**- వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎంగిలిపూల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తెలంగాణ ఆడ బిడ్డలందరికీ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. 9 రోజుల పాటు జరుపుకునే పూల పండుగ, బతుకునిచ్చే బతుకమ్మ పండుగను ఆడబిడ్డలు పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ అత్యంత వైభవంగా ఆనందోత్సహాల మధ్య జరుకోవాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబురాలు ముగుస్తాయన్నారు. బతుకమ్మ సంబురాలు సందర్భంగా ఎనిమిది రోజులు వైవిధ్యమైన నైవేద్యాలు అమ్మవారికి సమర్పిస్తారని తెలిపారు. మహిళలు తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను తయారు చేసుకొని ఆటపాటలతో సంప్రదాయబద్దంగా సంబురాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. తెలంగాణ పల్లె పల్లెనా బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకోవాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

## ప్రజాభవన్‌లో బతుకమ్మ సంబరాలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎంగిలి బతుకమ్మతో బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ మహిళా సిబ్బంది రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడారు. అలాగే లయబద్ధంగా కోలాటమాడారు. పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ సంబురాల ప్రారంభం సందర్భంగా మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలంగాణరాష్ట్ర ప్రజలకు అలాగే మానకొండూర్ నియోజకవర్గ మహిళలు, ఆడబిడ్డలకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## డిసిసి కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగ ర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ నాయక్, గడ్డం విలాస్ రెడ్డి ,వెన్న రాజమల్లయ్య, విక్టర్, కుర్ర పోచయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సలీముద్దీన్, ఎండి అజీమ్, కంకణాల అనిల్, పడి శెట్టి భూమయ్య, ములకల ప్రవీణ్, అమీర్, మెతుకు కాంతయ్య, వంగల విద్యాసాగర్, నిహాల్, నాగుల సతీష్, దన్న సింగ్, ఎండి చాంద్, మూల జయపాల్, మాదాసు శ్రీనివాస్, వెన్నం రజిత, చింతల్ కిషన్, ఇన్నారెడ్డి, శకుంతల, పొలాస వాసు, పర్వత మల్లేశం, పోరండ్ల రమేష్,దామోదర్, కోడూరు రవీందర్ గౌడ్, సుదర్శన్, మారంపల్లి లక్ష్మీనారాయణ,మమత, సర్రిల్ల రతన్ రాజు,హస్తపురం తిరుమల,హుజూరుద్దీన్, పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో నేటి నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు

**సూర్య ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో దసరా ఉత్సవములను పురస్కరించుకొని నేటి నుండి ఈనెల 12 వరకు శ్రీరామ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహి ంచబడునని ఆలయ ఈవో కందుల సుధాకర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకములు అర్చనలు తీర్థ ప్రసాద వినియోగము జరుగునని తెలిపారు. ఈనెల 10న సద్దుల బతుకమ్మ, 12న దసరా పండుగలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. దసరా పండుగ రోజున స్వామి వారి ప్రధాన దేవాలయం నందు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు అర్చనలు స్నాపన తిరుమంజనా కార్యక్రమమును నిర్వహించడంతోపాటు వాహన పూజలు జరుపబడునని, సాయంత్రం 5 గంటలకు స్వామివారి గ్రామ దేవాలయములో శమీ వృక్ష పూజ జరిగిన అనంతరం స్వామి వారు అశ్వ వాహనంపై గ్రామ పురవీధులలో భక్తులకు దర్శనమిస్తారని, కావున ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నారు.

## గాంధీజీకి నివాళులర్పించిన మున్సిపల్ ఛైర్మన్

**సూర్య జమ్మికుంట**



జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్ వద్ద మున్సిపల్ ఛైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ అయాజ్‌లు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్మెన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో గాంధీ జయంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




గాంధీ జయంతి సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాల యంలో మహాత్మా గాంధీజీ జయంతిని ఘనంగా జరుపుకో వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీజీ బాటలో నడవాలని సత్యాగ్ర హంతోని స్వాతంత్ర్యం సాధించారని మనమందరం కూడా వారి సూచనలను మార్గాన్ని అనుసరించి హింసకు తావు లేకుండా అహింసా మార్గం ద్వారానే సమస్యలను పరిష్కరించుకో వాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో డి ఐ ఓ డాక్టర్ సాజిదా, ఏవో ఖాదర్, డిపిఓ స్వామి,సూపర్డెంట్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**సూర్య రామడుగు/కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాం రెడ్డి గోపాల్రావుపేట బస్టాండ్ కూడలిలో గల గాంధీ విగ్రహానికి గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం స్వీట్స్ పంచడం జరిగినది. ఈ కార్యక్రంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నేరెళ్ల కవితా రాజు, నేరెళ్ల రాజు మాజి ఉపసర్పంచ్, మాజి వార్డ్ మెంబర్ పొన్నం లింగస్వామి, బెడబుగ్గ జంగం అధ్యక్షులు రాజేశం, లక్ష్మీనారాయణ, నాగ రాజు, కర్ర శ్యాంసుందర్ రెడ్డి, రాజి రెడ్డి, ముకుంద రెడ్డి మాజి ఎంపీటీసీ, దామోదర్ రెడ్డి, హన్మంత రెడ్డి, గంగయ్య, వెంకన్న, కపిల్, సుధాకర్ రెడ్డి, పిండి మల్లా రెడ్డి మాజి వార్డ్ మెంబెర్, రాజేశం, రాజి రెడ్డి, దుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామ పంచాయతీలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు నేదునూరి సంపత్, సభ్యులు చంద్రమౌళి,పరశురాములు, పెండ్యాల రామ కృష్ణ, నాయకులు కేతిరెడ్డి ఎల్లారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, మడుపు శ్రీనివాసరెడ్డి, గంగరాజం, జక్కని రవీందర్, అడిచర్ల తిరుపతి, విజేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, సంపత్, సింగారెడ్డి, సత్యనారాయణ, మార్కండేయ పాల్గొన్నారు.

# శిథిలావస్థలో తిర్మాలాపూర్ ఉప పశు వైద్య కేంద్రం

**- సిబ్బంది లేక ఇబ్బంది పడుతున్న గ్రామ రైతులు**

**- ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం మండల పశు వైద్య అధికారి కమలాకర్**

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిర్మలాపూర్ గ్రామంలో ఉన్న ఉప పశు వైద్య కేంద్రం శిథిలావస్థలో ఉన్నది. పూర్తిగా డ్యామేజ్ అయ్యి ఏ సమయంలో నైనా కూలి పోయే ప్రమాదంగా మారింది. గ్రామంలో పాడి రైతులు పెద్ద మొత్తంలో ఉన్నారు. పశువులకు సంబంధించిన చికిత్స కోసం ప్రైవేట్ పశు వైద్య సిబ్బందినీ ఆశ్రయించి అధిక డబ్బులను వెచ్చించి పశువులకు వైద్యాన్ని అందిస్తున్నారు.ప్రభుత్వ పశు వైద్య సిబ్బంది గ్రామానికి రాక చాలా రోజులు అవుతుంది అని గ్రామస్థులు తెలిపారు. ఒక పక్క కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాడి రైతులను ప్రోత్సహిస్తూ పాడి పరిశ్రమలను పెంపొందించే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాయి. కానీ తిర్మలాపూర్ గ్రామంలో పాడి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. గ్రామంలో ఉన్న ఉప పశు వైద్య కేంద్రం పూర్తిగా శిథిలావస్థ లో ఉండగా గ్రామానికి పశు వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నాము అని గ్రామంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి ప్రభుత్వ పశు వైద్య సిబ్బంది వచ్చి గ్రామంలో ఉన్న పశువులకు వైద్యాన్ని అందించక చాలా రోజులు అవుతుంది అని గ్రామ పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామానికి పశు వైద్య సిబ్బంది నీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని శిథిలావస్థలో ఉన్న ఉప పశు వైద్య కేంద్రానికి నూతన భవనమును నిర్మించి పూర్తి స్థాయిలో గ్రామానికి పశు వైద్య సిబ్బందినీ కేటాయించి గ్రామ పాడి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని తిర్మలాపూర్ గ్రామ రైతులు కోరుతున్నారు.



**ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం మండల పశు వైద్య అధికారి కమలాకర్**

తిర్మలాపూర్ గ్రామంలో ఉన్న ఉప పశు వైద్య కేంద్ర భవనము శిథిలావస్థలో ఉన్నది. సిబ్బంది లేదు నూతన భవనమును నిర్మించాలని సిబ్బంది నీ నియమించి గ్రామానికి కేటాయించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం.గ్రామ పంచాయతి నుండి గ్రామంలో ఏదైనా భవనమును తాత్కాలికంగా ఉప పశు వైద్య కేంద్రానికి కేటాయించాలని దీనికి గ్రామం లోని ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామ రైతులు సహకరించాలని కొడిమ్యాల మండల పశు వైద్య అధికారి కమలాకర్ కోరారు.

## ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్, మాజీ ఎమ్మెల్యే సాగర్ రావు**

**సూర్య మెట్‌పల్లి**



జాతిపిత మహాత్మా గాంధీ, దేశ మాజీ ప్రధాని దివంగత లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఖాదీ ఆవరణలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి గాంధీ వడికిన చరకతో నూలు వడికారు. అనంతరం శాస్త్రి యువజన సంఘం ఆధ్వర్యంలో శాస్త్రి చౌరస్తాలో జరిగిన శాస్త్రి జయంతి వేడుకల్లో పాల్గొని శాస్త్రి విగ్రహానికి పూలమాల వేశారు. మహాత్మా గాంధి, లాల్ బహదూర్ శాస్త్రిలు దేశ స్వాతంత్ర్యం కోసం ఎనలేని పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు తదితర నాయకులు ఉన్నారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్

**- ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల అర్బన్ టి ఆర్ నగర్‌లో బుధవారం గాంధీ మహాత్ముని జన్మదినం పురస్కరించుకొని మహాత్మా వందనం అని నినాదంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు జగిత్యాల బ్రాంచ్‌కి చెందిన డాక్టర్స్ బృందంచే నిరుపేదలైన వృద్ధులను వారిని పరీక్షించి ఉచితంగా రక్త ,బిపి, షుగర్ టెస్ట్ నిర్వహించి మందులతో పాటు పండ్లు,బ్రేడ్స్ పంపించేశారు. జగిత్యాల ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్స్ గూడూరి హేమంత్, సెక్రటరీ ఆకుతోట శ్రీనివాసరెడ్డి, ట్రెజరర్ సుధీర్ కుమార్ వారి సిబ్బందితోపాటు ఆశ్రమ నిర్వాహకులు అధ్యక్ష, కార్యదర్శి టీవీ సూర్యం, ముమ్మాడి నాగభూషణం, సభ్యులు, జొన్నల రాము, కేర్ టేకర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య, రాయికల్**



మండలంలోని అల్లిపూర్ గ్రామం లో తాలూక గంగారెడ్డి కూతురు ఇటీవల అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యు లను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి పరామర్శించారు.వారి వెంట మాజీ సర్పంచ్ గంగారెడ్డి,జగిత్యాల రూరల్ మండల నాయకులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ హెూదాలో ఉన్న నాయకులు ఉన్నారు.

## 70 వ సారి రక్తదానం చేసిన చిరంజీవి అభిమాని రవి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణానికి చెందిన సిని హీరో చిరంజీవి అభిమానుల సంఘ నాయకుడు కనపర్తి రవి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అత్యధికంగా 70 సార్లు రక్త దానం చేసిన సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.ప్రతి రోజు రక్తం అందుబాటులో లేక ఎంతో మంది చనిపోతున్నారని తెలిసి ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి అదుకుంటున్నానని, తనతో పాటు మిత్రులు రక్త దానం చేస్తున్నారని కనపర్తి రవి తెలిపారు.

## స్వచ్ఛభారత్ దివాస్‌కు కోరుట్ల మున్సిపాలిటీ ఎంపిక

**సూర్య- కోరుట్ల**



స్వచ్ఛభారత్ దివస్‌ని పురస్కరించుకొని స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభమై 10 సంవత్సరాలు గడిచిన సందర్భంగా జరుగుతున్న పురస్కారాలకు తెలంగాణ నుంచి 4 మున్సి పాలిటీలు ఎంపిక కావడం జరిగింది. దీనిలో ఒకటి కోరుట్ల పట్టణం కావ డం గర్వకారణం. దీనిని పురస్కరించుకొని ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి DMA గౌతమ్‌తో కలిసి మున్సిపల్చైర్పర్సన్ అన్నం లావణ్య అనిల్, మున్సి పల్ కమిషనర్ బట్టు తిరుపతి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్‌కి ఇక ముందు కూడా అన్ని పట్టణాలు సమర్థవంతంగా నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని, స్వచ్ఛ భారత్ మిషన్ అనేది ఇలాగే ఇకముందు కూడా కొనసాగుతుందని, ఇది అందించే పురస్కారాలను పట్టణాలు అందుకోవాలని ఆయన తెలిపారు.దీనిని ఉద్దేశించి చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కోరుట్ల మున్సిపల్ జాతీయస్థాయిలో ఎంపిక కావడం తమకు గర్వంగా ఉందని, వారు తెలిపారు. పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు, పరిశుద్ధ కార్మికులు అందరి కృషి వాళ్ళ మన పట్టణం ఈ స్థానంలో ఉందని వారందరి ధన్యవాదాలు తెలిపారు.

## డిఎస్సీలో సత్తా చాటిన కొత్తపేట యువకుడు

**- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు**

**సూర్య ఎండపల్లి**



మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన కుశనపల్లి ప్రసాద్, ఇటీవల వెలువడిన డి ఎస్సి ఫలితాల్లో సత్తా చాటి జగిత్యాల జిల్లాలో 136 ఎస్ జి.టీ పోస్టులకు గానూ జిల్లాలో 105 ర్యాంక్, ఎస్సీ కేటగరీలో 12 వ ర్యాంక్ సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు, కష్ట పడితే సాధ్యం కానిది లేదని నిరూపించాడు, అటు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు, అభిమానులు సన్నిహితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

**- జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదనపు కలెక్టర్ పి. రాంబాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ గాంధీ జీవనం గురించి మనం చిన్నప్పటి నుంచి చదువుతున్నామని అన్నారు. నేటి సమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని, స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని, దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరాయంగా లక్ష్యం కోసం శ్రమిస్తే ఫలితం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆదనపు కలెక్టర్, పి రాంబాబు రెవెన్యూ, బిసి వెల్ఫేర్ సాయిబాబా, ఎస్సీ వెల్ఫేర్ రాజ్ కుమార్, అధికారులు, డిఆర్ డిఓ & డిపిఓ రఘువరన్, కలెక్టరేట్ సూపరిండెంట్స్ వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య మెట్‌పల్లి**



పట్టణానికి చెందిన బి. కృష్ణం రాజు అనారోగ్యానికి గురికావడంతో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను ఆశ్రయించడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్‌ఓసికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రెండు లక్షల రూపాయల ఎల్ ఓ సి చెక్కును బుధవారం లబ్ధిదారునికి ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ అందజేశారు.

## ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని శ్రీ హిందూ కాలికామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గ శరన్నవరాత్రోత్సవాల ఆహ్వాన పత్రాన్ని బుధవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. పట్టణంలోని ఇందిరా భవన్ ఎమ్మెల్సీ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వారి కుమారుడు తాటిపర్తి రాంచంద్ర రెడ్డికి ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రాన్ని అందచేసి వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

## రచయిత గుండి శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రదానం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత గుండి శ్రీనివాస్‌కు "నృసింహ పురాణము ఏకమధ్యయనం"అనే అంశంపై డాక్టర్ సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గుండి శ్రీనివాస్‌ను బుధవారం సీనియర్ పాత్రికేయులు ఐ జె యూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి.వి.సూర్యం, కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఘనంగా శాలువతో సత్కరించి అభినందించారు.

## సైన్ బోర్డ్‌ను ఏర్పాటుచేసిన ఎస్సై

**సూర్య మేడిపల్లి**



మండలంలోని ఎన్ హెచ్63జాతీయ రహదారిపై మేడిపల్లి మోహన్ రావుపేట్ మూల మలుపు ప్రాంతంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.ఈ ప్రమాదాలలో కొందరు ప్రాణాలు కూడా కోల్పోవటం జరుగటంతో మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ ప్రమాధకరంగా ఉన్న మూల మలుపుపై తీవ్ర ప్రమాదాలు జరుగు స్థలం,నెమ్మదిగా వెళ్ళుము.రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఉన్నవి.జాగ్రత్తగా చూసి వెళ్ళండి అనే సైన్ బోర్డును ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్యామ్ రాజ్‌ను పలువురు అభినందించారు.

# దసరా ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

## - కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలు సత్ప్రవర్తనను నిలబెట్టుకోవాలి

## - సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలు దసరా ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, ఆదర్శ వంతులైన కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలు సత్ప్రవర్తనను నిలబెట్టుకోవాలని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గ్రామ వివిధ కుల సంఘాల నాయకులతోపాటు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలతో రాబోయే దసరా ఉత్సవాల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలను ప్రజలు మంచి మనసుతో పండుగ వేడుకలను జరుపుకోవాలని, ప్రజలు పోలీసులకు సహకరించాలని, పోలీసులు ఎల్లవేళలా ప్రజల సేవకై అంకితభావంతో ఉన్నామ



న్నారు. గ్రామంలో ప్రజలు రాగద్వేషాలకు పోకుండా కుల మతాల తారతమ్యం లేకుండా ఒకరినొకరు గౌరవించుకుంటు దసరా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. దసరా వేడుకల నిర్వహణపై గ్రామ ప్రజలు ఎవరైనా వారికి దోచిన సలహాలు సూచనలు చెప్పవచ్చు అన్నారు. ప్రభుత్వ అన్ని శాఖలు సమన్వయంతో ఉత్సవాలను ప్రజలు జరుపుకునే విధంగా ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించాలన్నారు. ఎవరైనా ఇతరులకు ఇబ్బంది కలగకుండా నడుచుకోవాలని, పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులను రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ చాలువాలతో సత్కరించారు. గాంధీజీ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామ వైశ్యసంఘం ఆధ్వర్యంలో అరటి పనులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ డిటి గర్రెపల్లి శంకరయ్య, గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీ ఓ సుధాటి గోవర్ధన్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్, గ్రామ కార్యదర్శి జి సత్యనారాయణ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన మంథని మునిసిపల్ చైర్ పర్సన్ రమాదేవి

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ కార్యాలయములో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రములో భాగంగా మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి శాలువాలు కప్పి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమములో ఇంచార్జ్ మునిసిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, పాలక వర్గ సభ్యులు గుండా విజయ లక్ష్మి పాపారావు, కుర్ర లింగయ్య, వి.కే రవి మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య, గోదావరిఖని**



రామగుండం నియోజకవర్గంలో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను బుధవారం పలు రాజకీయ, స్వచ్ఛంద సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన చౌరస్తా వద్దగల గాంధీ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సివిల్ సొసైటీ ఫోరం సభ్యులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ పాల్గొని గాంధీ విగ్రహం వద్ద నివాళి ఘటించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఏసిపి మడత రమేష్ తోపాటు పలువు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు శాసన సభ్యులు రాజ్ ఠాకూర్, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి ప్రశంస పత్రం ఇచ్చి సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ , ముస్తాఫా, దాతు శ్రీనివాస్, కన్నూరి సతీష్ కుమార్, కొమ్ము వేణు, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, కల్వల సంజీవ్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య కమాన్‌పూర్**

ఈ రోజు పెంచికల్ పేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల ఉపాధ్యక్షుడు నూనేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు SC సెల్ మండల ఉపాధ్యక్షుడు దబ్బేట రాజేష్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఇరుగురాల రాజు సీనియర్ కాంగ్రెస్ పల్లె కనకయ్య అనవేన వేణు యూత్ ప్రెసిడెంట్ పిడుగు విష్ణు లింగాల రాజేందర్ ఇరుగురాల రాజయ్య కుంభం రవి కుంభం సంతోష్ పాల్గొన్నారు.

### జలపాతం రోడ్డు మరమ్మతులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని సబ్బితంలోని గటు సింగారం జలపాతం (వాటర్ ఫాల్) వెళ్ళు రోడ్డును ఎమ్మెల్యే కృషితో మరమ్మతులు చేశారు. గత 10 సంవ త్సరాల నుండి గుంతలు పడి బురద మయంగా మారింది. వర్షాకాలం వచ్చి దంటే గ్రామం లోని రైతులు పొలం పనులకు వెళ్ళాలన్నా, పర్యాట కులు జలపాతం సందర్శనకు వెళ్ళాలన్నా అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రోడ్డు మరమ్మతులు చేయాలని పెద్దపల్లి శాసన సభ్యులు విజయరమన రావు దృష్టికి తీసుకు వెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే అత్యవసర పనుల క్రింద 5 లక్షలు రూపాయలు కేటాయించి పనులు చేయుటకు ఆదేశించారు. సబ్బితం నుండి గట్టు సింగారం జలపాతం వరకు రోడ్డుకు ఇరు వైపుల వున్న చెత్త,ముళ్ళపొద లను జె సీబీ ద్వారా తొలగించి రోడ్డుపై మొరం పోసి చదును చేశారు. ఈ సందర్భంగా రైతులు,ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చంద శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కీర్తి హరీష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు కందుల అశోక్, మధాసు రాజయ్య, కల్లిపెల్లి కిష్టయ్య, నూనె రమేష్, గుమ్మడి ప్రసాద్ పాల్గొన్నారు.

### పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రానికి చెందిన ముద్దసాని సమ్మయ్య అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రోజు మరణించాడు. వివరాల్లోకి వెళ్తే సమ్మయ్యకు భార్య స్వరూపతో 20 సంవత్సరాల క్రితం వివాహం జరగగా పిల్లలు పుట్టలేదని మానసికంగా బాధపడుతూ మద్యానికి బానిసగ మారాడని, ఆక్రమంలో ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

### జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య ముత్తారం**



ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు. ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెడీసిసి చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్రావు, ముత్తారం మండల మహిళ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, బొల్నేని బుచ్చమ్ రావ్, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ కోల విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి చంద్రమౌళి, ఆకోజు అశోక్, తీగల సత్యనారాయణ రావు, రాజయ్య, పర్స శ్రీనివాస్, లక్కం ప్రభాకర్, మీనుగు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

### గంగారం వాసికి నేషనల్ యూనియన్ అవార్డు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన అంబాల రాజయ్యకు నేషనల్ యూనియన్ అవార్డు దక్కింది. మంగళవారం తిరుపతిలో స్నేహ ఆర్ట్ అకాడమీ, స్వరవాని కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన జానపద గేయాలు ఆలాపన పోటీలో ప్రతిభ కనబరిచి అంబాల రాజయ్య నేషనల్ యూనియన్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రశంసా పత్రం,మేమెంటో అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైన అంబాల రాజయ్యకు గంగారం గ్రామస్తులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి జక్కుల దామోదరరావు హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ ధశరథం సదానందం, బతిని శ్రీనివాస్,శనిగరము తిరుపతి,డివిజన్ అధ్యక్షులు మార్క రాజు, తిరుపతి రెడ్డి,అనుము రాములు, సాగర్,ఆకుల రాజిరెడ్డి,మహేష్, అవినాష్, సారయ్య నాయక్, కుమార్,రాకెశ్,రాజేశం,మార్కండేయ,అజయ్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడా పోటీలకు విద్యార్థి ఎంపిక

**సూర్య-పెద్దపల్లి రూరల్**





ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు నారాయణపేట జిల్లాలోని గోస్కి ప్రభుత్వ హైస్కూల్లో అక్టోబర్ 3న జరిగే హ్యాండ్ బాల్ క్రీడా పోటీలకు అప్పన్నపేట విద్యార్థి మణికంఠ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం మెమొంటోతోపాటు బొకేతో అభినందించారు. సెప్టెంబర్ 30న అల్ఫోర్స్ పాఠశాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ సెలక్షన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నారాయణపేట జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికయినట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు డాక్టర్ వేల్పుల సురేందర్ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు రామేశ్వర్, అశోక్ రాజేశ్వర్, కనకయ్య శ్రీనివాస్ భాస్కర్ జ్యోతి వాసంతి, మంజుల ఉపాధ్యాయులు మణికంఠను అభినందించారు.

### ఎస్సారెస్పీ కెనాల్‌లో గుర్తుతెలియని శవం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆరేపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ డి 86 కెనాల్‌లో గుర్తుతెలియని శవం కొట్టుకు వచ్చిందని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఎస్సై వెంకటేష్ వివరాల ప్రకారం బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం ఆరేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి మాటూరి రేణుకకు గ్రామస్తుడు లోమిత శ్రీకాంత్ ఆమెకు ఫోన్ చేసి సమాచారం తెలుపగా ఆమె వెంటనే గ్రామ పంచాయతి సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి కెనాల్ కాల్వ నుండి మృతదేహాన్ని బయటకు తీసి పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే సంఘటన స్థలానికి చేరి శవ పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసుకొని శవాన్ని పెద్దపెల్లి ఆస్పత్రి తరలించి మార్చూరులో భద్రపరచినట్లు తెలిపారు. సుమారు మృతుని వయస్సు 30 ఏళ్లు ఉంటుందని ఎత్తు ఐదు పీట్ల రెండించులు, చామన్ చాయ కలర్ కలిగి ఉన్నాడని. అతనిపై ఎలాంటి వస్త్రాలు లేవని ఎస్సై వివరించారు. ఆచూకీ తెలిసినవారు కాల్వ శ్రీరాంపూర్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై వెంకటేష్ తెలిపారు.

### ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీధర్ గాంధీ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ఫయాజ్, ఏపీవో రమేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ వెంకట రమణ, జె ఈ రాజయ్య, టి ఏకు వెంకటేష్, దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# "అల్ఫోర్స్" లో ఘనంగా గాంధీజీ... శాస్త్రీజీ జయంతోత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గాంధీజీ, శాస్త్రీజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారని, యావత్భారతవణిని జాగృతం చేసి స్వాతంత్ర్యం సాధించిన గొప్ప నాయకులని, మహానీయులని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్రకార్యాలయంలో ఏర్పాటుచేసినటువంటి గాంధీజీ, శాస్త్రీజీ జయంతోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైనారు.వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి గాంధీజీ మరియు శాస్త్రీజీ చిత్ర



పటాలకు పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంజీ, శాస్త్రీజీ చాలా గొప్ప నేతలని మరియు ప్రజలను ప్రభావితం చేసిన ఆదర్శవంతులని చెప్పారు. గాంధీజి ధృడసంకల్పంతో చక్కటి కార్యాచరణ ప్రణాళికలతో ప్రజలను ఏకతాటిమీదకు తెచ్చి స్వాతంత్ర్యం సాధించిన అవసరం ఎంతగానో వుందని, బ్రిటిష్ల చెరనుంచి విముక్తి పొందడంతో చాలా గొప్పదేశంగా పిలవడం జరుగుతుందని వారు చెప్పారు. వారి త్యాగాన్ని గుర్తించి, లక్ష్యసాధన దృష్టిలో పెట్టుకుని రవీంద్రనాథ్ టాగూర్ వారిని మహాత్మగా పిలిచారని చెప్పారు.ప్రజలందరు వారిని ఆదర్శంగా తీసుకోని వారు ఏర్పరిచిన ఆశయాలను నేరవేర్చి వారికి ఘననివాళి తెలిపినవారవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యసంస్థల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అహింసతో స్వాతంత్రం సాధించిన ఘనుడు గాంధీజీ

**సూర్య, చొప్పదండి**



అహింసను ఆయుధంగా చేసుకొని స్వాతంత్రాన్ని సాధించిన ఘనుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, కమిషనర్ నాగరాజు అన్నారు. గాంధీజీ 155 వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో చిత్ర పటానికి, పాత కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి,మేనేజర్ ప్రశాంత్ కుమార్,నాయకులు సాంబయ్య, పెరుమాళ్ళ గంగయ్య గౌడ్,దండే కృష్ణ, నలమాచు రామకృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**




జాతిపిత మాత్మ గాంధీ 155 వ జయంతి వేడుకలు పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ఉన్న గాంధీ విగ్రహానికి సమాచార హక్కు విజ్ఞాన సమితి ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ సత్యాగ్రహమే అహింస మార్గంతోనే పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత దేశానికి స్వాతంత్ర్యం సాధించామని ప్రతి ఒక్కరు మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు స్వరాజ్ , సతీష్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో శాంతియుతంగా పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యన్ని అందించిన మహనీయులు జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. గాంధీజీ 155 వ జయంతి సందర్భంగా గాంధి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేష్, కిరణ్, మహేష్, గోపాల్ రెడ్డి, సాయి, రమేష్, రాజబాబు, రవికుమార్, రమేష్, ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి ఉత్సవాలు కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలోని సమావేశ మందిరములో ఘనంగా నిర్వహించడము జరిగింది. ఈ కార్యక్రమములో డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) ఎస్. భూపతి రెడ్డి, పర్సనల్ ఆఫీసర్ ఎం. చంద్రయ్య,అకౌంట్స్ ఆఫీసర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కరీంనగర్ జోన్ కార్యదర్శి కె. యుగంధర్ రెడ్డి, రామారావు, ఏ.టి.ఎం. లాజిస్టిక్స్ మహాత్మా గాంధీచిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి రీజనల్ మేనేజర్ కార్యాలయ అసిస్టెంట్ మేనేజర్ బి. సత్తయ్య,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయ సిబ్బంది, రీజనల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది,సెక్యూరిటీ సిబ్బంది పాల్గొని జాతిపితకు నివాళులు అర్పించారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్, జగిత్యాల బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తేదీ 2 -10 -24 రోజున కరీంనగర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో సబ్ జూనియర్, జూనియర్ కంబైన్ టోర్నమెంట్స్ సెలక్షన్స్ బాలబాలికలకు పోటీలు జరిగినాయి. 5 -10 - 2024, 6 -10- 2024 తేదీల్లో జరిగే హైదరాబాదు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్ కంబైన్ టోర్నమెంట్ పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున జూనియర్ బాలుర కేటగిరీలో ఎస్ అబ్దుల్ రహీం, జగిత్యాల్ శ్రీ లక్ష్మీనరసింహ ,పెద్దపెల్లి షేక్ ఇబ్రహీం, జగిత్యాల్, మహమ్మద్ అమన్ పాషా జగిత్యాల్ ,తనీష్ రాజ్ కరీంనగర్, కే రామ్ చరణ్ జగిత్యాల్ ,పీ. సాకేత్, జగిత్యాల్ పి సుకుమార్ కరీంనగర్ జాయిద్ ఎర్త్ మా జగిత్యాల్ ,మణిహాస్ గోరే పెద్దపల్లి ,ఆకుల మని చరణ్ , కరీంనగర్ సబ్ జూనియర్ బాయ్స్ కేటగిరీలో సాదిక్ పెద్దపల్లి, జె శివశంకర్ పెద్దపల్లి ,రాఘవ్ జగిత్యాల్ ,అద్విద్ శివ పెద్ద పల్లి ,పి ఆ నుమల్ రెడ్డి ,పెద్దపల్లి రూపక్ పెద్దపెల్లి ,పి శివకుమార్ జగిత్యాల్ ,కే రేవంత్ పెద్దపల్లి ,సి వరుణ్, ఎం వర్షిత్ పెద్దపల్లి ,జి సాయి మని జగిత్యాల్ ,బి అబిక్షిత్ సబ్ జూనియర్ బాలికల విభాగంలో కె తేజస్విని జగిత్యాల్ ,ఎస్ స్వరాలి జగిత్యాల్ ,టీ మన శ్రీ జగిత్యాల్ ,హన్సిక జగిత్యాల్ ,సిమ్రిత రెడ్డి కరీంనగర్ ఏం నిధి కరీంనగర్, ఎం నక్షత్ర కరీంనగర్ ఎంపికైనారు వీరిని కరీంనగర్ టీఎన్జీవో జిల్లా ప్రెసిడెంట్ దారం శ్రీనివాస్ రెడ్డి ,కరీంనగర్ డివైస్ ఓ శ్రీనివాస్ గౌడ్ ,టీజీవో నాయకులు మడిపల్లి కాళీ చరణ్ ,కరీంనగర్ టౌన్ టీఎన్జీవో ప్రెసిడెంట్ హరిమిందర్ సింగ్ ముఖ్య అతిథులుగా వచ్చి అభినందించడం జరిగింది ఇందులో కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శులు కొత్తకొండ సంపత్ కుమార్, జగిత్యాల బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్, కరీంనగర్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ జి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా బాధ్యులు జి మురళి ,గోల్కొండ శ్రీరామ్, ప్రదీప్ ,కోచ్ వికాస్ రామకృష్ణ పాల్గొన్నారు.

## పుష్ప 2తో ఐటిసి మంగళదీప్ భాగస్వామ్యం

### -అల్లు అర్జున్ ముఖ చిత్రంతో ప్రత్యేకమైన అగరుబత్తి ప్యాక్ విడుదల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




భారతదేశంలోని ప్రముఖ అగరబత్తిల బ్రాండ్లలో ఒకటైన ఐటిసి మంగళదీప్, ప్రముఖ తెలుగు నటుడు అల్లు అర్జున్ నటించిన, త్వరలో విడుదల కానున్న చిత్రం ' పుష్ప 2: ది రూల్' తో అధికారిక భక్తి భాగస్వామిగా జట్టు కట్టినట్లు వెల్లడించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని , ఐటిసి మంగళ్‌దీప్ తమ కో-బ్రాండెడ్ లిమిటెడ్ ఎడిషన్ మంగళ్‌దీప్ సెంట్ 3 ఇన్ 1 అగర్బత్తి ప్యాక్ ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ మ్యాచెస్ & అగర్బత్తి వ్యాపార విభాగ డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తాయల్ మాట్లాడుతూ ఈ ప్యాక్ మొదట దక్షిణ భారత మార్కెట్లో విడుదల చేయబడుతుందని, తర్వాత ఇ-కామర్స్ చానెళ్ళ ద్వారా భారతదేశ వ్యాప్తంగా ఇతర మార్కెట్లకు విస్తరించబడుతుందన్నారు.ప్రజలను వారి భక్తి భావముతో అనుసంధానించాలనే మంగళ్‌దీప్ యొక్క నిబద్ధతను ఈ భాగస్వామ్యం వేడుకగా జరుపుకుంటుందన్నారు. పుష్ప 2 జట్టుతో మంగళదీప్ భాగస్వామ్యం అనేది తో శాశ్వత సంప్రదాయాన్ని ఆధునిక సినిమా యొక్క ఉత్తేజకరమైన ప్రపంచంతో సమ్మిళితం చేస్తుందన్నారు. అల్లు అర్జున్ ముఖ చిత్రం తో వచ్చేటటువంటి పరిమిత-ఎడిషన్ సెంట్ 3 ఇన్ 1 అగరబత్తి ప్యాక్, భక్తులు, అభిమానులను ఆకట్టుకునేలా ఉంటుందని తెలిపారు. మైత్రీ మూవీ మేకర్స్ సహ వ్యవస్థాపకుడు రవి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం తమ చిత్రం యొక్క స్ఫూర్తిని మంగళదీప్ వారసత్వం యొక్క గొప్ప సంప్రదాయంతో విలీనం చేస్తుందన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా మహాత్మ గాంధీ( జాతిపిత) జయంతి వేడుక నిర్వహణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాల యములో బుధవారంనాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మినారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ సత్యం, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం సాధించుటలో కీలక పాత్ర పోషించిన ఘనుడన్నారు. అనేక దేశాలు ఆయన మార్గాలను నేటికీ అనుసరిస్తునయన్నారు. మనం కూడా మహాత్మ గాంధీ గారి ఆశయాలను పాటిస్తూ ముందుతరాలకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ (సీ.సీ.ఆర్.బి.) విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి(సంక్షేమం) లతో పాటు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది వున్నారు.

## .గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ సర్కార్ తోనే సాధ్యం

**సూర్య, చొప్పదండి**



మహాత్మ గాంధీ 155 వ జయంతి పురస్కరించుకుని చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని అలాగే వారి ఆశయ సాధనకై నిరంతరం కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, మార్కెట్ పాలకవర్గ సభ్యులు ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, చుప్ప శ్రీనివాస్, చిలుక సంజీవ్, జక్కుల అనిల్ కుమార్, గోస్కుల కొమురెల్లి, పత్తిపాక నరేష్ నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, చీకటి కుమారస్వామి, పెద్ది రాజేందర్, దూస కైలాసపతి, గడమల్ల గంగారాం, నూనె చందు, మారం శ్రీనివాస్ యాదవ్, పెద్ది శ్రీనివాస్, దొంగరి రమేష్, కళ్యాణపు శ్రీనివాస్, జహంగీర్, ఇరుకుల్ల సంతోష్, తోట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీకి నివాళులు అర్పించిన ఎంఎల్ఏ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గాంధీ జయంతి సందర్భంగా నగరములోని ఖర?నాగడ్డ చౌరస్తా, కోతీరాంపూర్ చౌరస్తాల్లో గల గాంధీజి విగ్రహానికి కరీంనగర్ ఎంఎల్ఏ గంగుల కమలాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం, గాంధీజీ అమర్ రహే అంటూ నినాదాలు చేసారు...ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు, ఐలేందర్ యాదవ్, గుగ్గిళ్ల జయశ్రీ, గందె మాధవి, నాయకులు గందెమహేష్, ఎడ్ల అశోక్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జాతిపితకు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

**సూర్య జమ్మికుంట**



హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ -బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతోత్సవం సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి సేవలు కొనియాడారు మహాత్మా గాంధీ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో స్వతంత్ర పోరాటాని ముందుకు నడిపిన వ్యక్తి అని ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా పోరాటం, విదేశీ వస్తువుల బహిష్కరణ తో గాంధీ నాయకత్వంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందన్నారు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మహాత్మా గాంధీ సిద్ధాంతాలను వారి యొక్క ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవాలని ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులు చేనేత దుస్తులు వాడాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాది సాంబమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి రవీందర్, యేగ్గని శ్రీనివాస్, భాస్కర్, బుర్ర కుమార్ గౌడ్, మడిపల్లి అశోక్ దేవేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
గురువారం 3 అక్టోబర్ 2024


# జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

హక్కుల సాధనకై శాంతియుత పోరాట మార్గాన్ని ప్రవచించి ఆచరణలో చూపిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రపంచానికి అహింస సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల నడిబొడ్డున గల మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి,మున్సిపల్ వైస్ చైర్మన్ మంచి శ్రీనివాస్ లు పూలమాలలు వేసి



ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహాయోధుడు మహాత్మా గాంధీ అని ఆయన సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆచరిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. మహాత్మా గాంధీ అహింస ద్వారా స్వాతంత్రాన్ని సాధించారని ఆయన అడుగుజాడల్లో కేసీఆర్ తెలంగాణను సాధించారని గుర్తు చేశారు. శాంతి మార్గము ద్వారా ఏదైనా సాధించవచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి,ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్,సెస్ డైరెక్టర్ దారుణం లక్ష్మీనారాయణ,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

**సూర్య వేములవాడ**



గాంధీ జయంతిని పురస్కరించుకుని అవోపా వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో వేములవాడ గాంధీ నగర్‌లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవోపా వేములవాడ యూనిట్ అధ్యక్షులు వంగళ మహేశ్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని, వారి మార్గంలో నడవడం వారి ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత ఆర్యవైశ్యులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఆమెటి శ్రీనివాస్, కోశాధికారి మద్ది సత్యనారాయణ, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ అనిల్ కుమార్,కార్యవర్గ సభ్యులు సిద్ధం శెట్టి వేణు, రేగురి అశోక్, మాడిశెట్టి కృపాల్, మాడిశెట్టి మహేష్, కముటాల శివకుమార్,కటకం శ్రీనివాస్,నరాల శ్రీనివాస్, ద్రైత సతీష్,మణికంఠ పాల్గొన్నారు.

## జాతిపిత బాపూజీ మార్గం అనుసరణీయం

**-ఎస్ఐ అశోక్**

**సూర్య రుద్రంగి**



జాతిపిత బాపూజీ మార్గం అనుసరణీయమని ఎస్ఐ సిరిసిల్ల అశోక్ అన్నారు. మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజన గ్రామాల్లో అధికారులు, నాయకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ అశోక్ సిబ్బందితో కలిసి జాతిపిత బాపూజీ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పి చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ తన జీవితాన్ని పూర్తిగా దేశ సేవకు అంకితం చేశారన్నారు. మాత్మ గాంధీ అహింస మార్గాన్ని చూపాడని దానిని ఆదర్శంగా తీసుకోని ఆయన అడుగు జాడల్లో నడవాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య గంభీరావుపేట**



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ మాజీ సర్పంచ్ అక్కపెల్లి బాలయ్య రాచర్ల పార్థసారథి శర్మ మల్యాల రాజ్వీర్ అజ్మీరా భాస్కర్ పెద్దవేని మల్లయ్య ఎడబోయిన ప్రభాకర్ లచ్చయ్య కోట లింగంలతో పాటు పాలవూరు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రపంచానికి అహింస సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహాయోధుడు మహాత్మా గాంధీ అని వారు సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆచరిస్తూ ముందుకు సాగాలని అన్నారు. గాంధీజీ చూపిన శాంతి మార్గము ద్వారా ఏదైనా సాధించవచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,మాజి జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, పిసిసి సభ్యుడు సంగీతం శ్రీనివాస్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు,సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానాల వీడీసీ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండలం మానాల వీడీసీ నూతన కార్యవర్గాన్ని బుధవారం గ్రామ స్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మానాల గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, అన్ని కుల సంఘాల సభ్యులు తెలిపారు.
మానాల వీడీసీ అధ్యక్షునిగా అంగారాకుల మహేష్, ఉపాధ్యక్షులుగా బుర్ర నారాయణ, లాకావత్ బాలును ఎన్నుకోవడం జరిగిందని మానాల వీడీసీ సభ్యులు, కుల సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అంగారాకుల మహేష్ మాట్లాడుతూ మానాల గ్రామ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నా నియామకానికి కృషిచేసిన అన్ని కుల సంఘాల సభ్యులకు వీడీసి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎలేటి చిన్నారెడ్డి, నాయకులు జక్కు మోహన్, తూం జలపతి, కొమ్ముల రవీంధర్, లక్కాకుల రమేష్, జక్కు లింగారెడ్డిలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డు గాంధీ జయంతి

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ అహింస మార్గంలో పోరాడి భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన జాతి పీత మహాత్మ గాంధీ అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, డైరెక్టర్ లు కళ్లపెల్లి సతీష్, మెరుపుల మహేష్, గంగిపెల్లి లచ్చయ్య మరియు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు

**-నివాళులు అర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



స్వాతంత్ర్య సమర యోధుడు, జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు బుధవారం సిరిసిల్లలో ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు జాతిపిత చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిరిసిల్ల లోని గాంధీ చౌక్ లో ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి కలెక్టర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని గాంధీ చౌక్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం,అహింస,సత్యాగ్రహం అనే మూడు ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాటం చేసి దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన గొప్ప యోధుడు గాంధీజీ అని కొనియాడారు. ఆయన సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగుతూ గాంధీజీ నమ్మిన సిద్ధాంతాలను,విలువలను నిబద్ధతతో ఆచరిస్తూ గాంధీజీ కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం చేయాలన్నారు. నేటి యువతరం గాంధీజీ జీవన మార్గాన్ని అనుసరిస్తూ దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా సేవలు అందించాలని పిలుపునిచ్చారు. గాంధీజీ లాంటి గొప్ప నాయకున్నీ ఆదర్శంగా తీసుకుని కష్టపడే తత్వం అలవర్చుకోవాలని,ప్రజలకు సేవ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ,సి.ఐ శ్రీనివాస్, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాలు ఏర్పాటు.. పరిసరాల పరిశుభ్రత

**- కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యాలయాల్లో పనులు చేపట్టిన అధికారులు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు వీర్నపల్లి మండల పరిషత్ అధికారులు విద్యాలయాల ఆవరణలో పలు పనులు చేపట్టారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇటీవల ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఆవరణ, బయట సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, ఆవరణ అంతా పరిశుభ్రంగా చేయించాలని మండల పరిషత్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పెరిగిన గడ్డి, చెత్తాచెదారని తొలగించాలని సూచించారు. దీంతో ఎంపీడీవో రఘురాం, ఎంపీఓ వాజిద్ విద్యాలయాల్లో పనులు పూర్తి చేశారు.

## డి ఎస్సీలో ర్యాంక్‌లు సాధించిన రజిత, సంపూర్ణలకు సన్మానం

**సూర్య ఇల్లంతకుంట**



మండల కేంద్రానికి చెందిన అంతటి రజిత ఇటీవల విడుదలైన డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో జిల్లాలో 7వ ర్యాంక్,కాసుపాక సంపూర్ణ 10 ర్యాంక్ సాధించిన సందర్భంగా గౌడ సంఘం, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆ సంఘాలు రజితను, సంపూర్ణలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య,ఉపాధ్యక్షుడు అంతటి రమేష్, మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, కోశాధికారి ముంజ భాస్కర్,మాజీ ఉపాధ్యక్షుడు అంతటి శ్రీనివాస్, అంతటి శ్రీకాంత్ బండారి నర్సయ్య, కొయ్యడ చందు, ముత్యం, మల్లయ్య పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

## - గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలి - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మహాత్మా గాంధీ జీవనం గురించి మనం చిన్నప్పటి నుంచి చదువుతున్నామని అన్నారు. నేటి సమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని , గాంధీ జీవితంలో ఎప్పుడు షార్ట్ కట్స్ వెతుక్కోలేదని, న్యాయబద్ధంగా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారని అన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ మొదలగు ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీ మహనీయులు ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదని కలెక్టర్ పేర్కొన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని, దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరాయంగా లక్ష్యం కోసం శ్రమిస్తే ఫలితం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. మన నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని, అటువంటి అవరోధాలను ఎదుర్కొంటూ మన లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలని అన్నారు. అనంతరం మహాత్మ గాంధీ స్మారక నిధి వారు రూపొందించిన మహాత్మ గాంధీ సూక్తుల పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, డి.ఎం. అండ్ హెచ్. ఓ. డాక్టర్ ప్రమోద్ కుమార్, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సి. సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మహాత్ముడు చూపిన బాటలో నడవాలి..

### - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రపంచానికి అహింస, శాంతి సిద్ధాంతాలను బోధించిన మహాత్మా గాంధీ బాటలో అందరం నడవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్ లోని మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రేయిని ఐఏఎస్ అజయ్ కుమార్, డీఆర్ఓ పవన్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీల సంక్షేమానికి చర్యలు

## - కలెక్టర్ పమేలా సత్పతి , జిల్లా జడ్జి ప్రతిమ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జైల్లో ఖైదీలు క్రమశిక్షణతో మెలగాలని.. వారి సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి , జిల్లా జడ్జి ప్రతిమ పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్లోని జిల్లా కారాగారంలో ఖైదీల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. శిక్ష పడ్డ వ్యక్తిని జైలులో మంచిగా మారుస్తామని.. జైలు నుంచి విడుదలైన తర్వాత బయట సమాజం కూడా ఆదరించాలన్నారు.కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి మాట్లాడుతూ అక్టోబర్ రెండు న ఖైదీల సంక్షేమ దినోత్సవం గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.నేరం చేసేందుకు 100 కారణాలు ఉంటాయని.. కానీనేరం చేసిన వాళ్లు మారెందుకు ఒక్క కారణం చాలన్నారు. ఎప్పటికప్పుడు ఖైదీల సమస్యలను పరిష్కరిస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కలెక్టర్, జడ్జి, సీపీ, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , ట్రైనీ ఐఏఎస్ అజయ్ మార్, డీఎల్ ఎస్ వెంకటేశ్, ఆర్డిఓ మహేశ్వర్ ను మెమొంటోలు అందించి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




## అహింసతోనే అఖండ భారతావనికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్ముడు గాంధీజీ

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గాంధీజీ సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని అన్నారు. స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రవీంద్ర కుమార్, రంగారెడ్డి, ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, RI లు రామక్రిష్ణ ,వేణు, RSIలు,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీదుర్గా భవానీ శరన్నవరాత్రోత్సవాలు

## - అమ్మవారికి మహాభిషేకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





త్రిలోకేశ్వరి సకలాభీష్ట ప్రదాయిని అయిన శ్రీదుర్గాభవానీ శరన్నవరాత్రోత్సవాల ప్రారంభంలో భాగంగా బుధవారం కరీంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అమ్మవారికి విశేష ద్రవ్యాలతో మహాభిషేకం నిర్వహించి, విశేష పూజలు, హారతులిచ్చారు. అనంతరం నవరాత్రోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వర శర్మ మాట్లాడుతూ దుర్గాభవానీ అమ్మవారు తొమ్మిది రోజులు తొమ్మిది రూపాల్లో భక్తులకు దర్శనమిస్తుందని, తొలిరోజైన గురువారం ఉదయం గురువందనం, గోపూజ, పుణ్యాహవాచనం, గ్రహ్యారాధన, కలశస్థాపన, చండీపారాయణ చతుష్షష్ట్యుపచార పూజ, చండీహెూమం, కన్యాసువాసినీ పూజలు జరుగుతాయని ఆయన వివరించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్‌తోపాటు భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహకారంతో బతుకమ్మ వేడుకలకు అన్ని ఏర్పాట్లు

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - మూల వాగు వద్ద ఏర్పాట్ల పరిశీలన

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో మూల వాగులోని బతుకమ్మ తెప్ప వద్ద బతుకమ్మ పండుగ ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, వివిధ పార్టీల నాయకులు, కౌన్సిలర్లతో కలసి ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మ పండుగకు వచ్చే మహిళ తల్లులుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ప్రభుత్వం తరపున తగిన సహాయ సహకారాలను అందిస్తున్నామని, ప్రకృతిని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లోనే ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. బతుకమ్మ తెప్ప వద్ద ఒక ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడేలా తగిన ఏర్పాట్లను చేస్తున్నామని, 8వ తేదీన జరిగే బతుకమ్మ వేడుకలను అందరం కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామన్నారు. వేములవాడ పట్టణంలో ఏడవ రోజున బతుకమ్మ పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పండగను అంగరంగవైభవంగా నిర్వా హించుకుందామని పేర్కొన్నారు.



## మహాత్ముడికి కేంద్ర మంత్రి ఘన నివాళి

### - ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేసిన బండి సంజయ్

**సూర్య కరీంనగర్ జిల్లా**



మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారి ఆలయ ఆవరణలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డితోపాటు పార్టీకి చెందిన పలువురు మహాత్ముడికి నివాళి అర్పించారు. మహాత్మాగాంధీ జీవితమే ఒక సందేశమని పేర్కొన్న బండి సంజయ్ కుమార్ మానవ సేవ మాధవ సేవ అనే గాంధీ మాటలను ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. అంతేగాకుండా ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. అనంతరం ఖాదీ మహెూత్సవ్ ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 'ఖాదీ స్టాల్' లో ఖాదీ బట్టలను కొనుగోలు చేశారు. స్వదేశీ వస్త్రాలను ప్రోత్సహించాలని కోరారు.

## విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య వేములవాడ**



వేములవాడ పోలీస్ స్టేషన్ లో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మిక తనిఖీ చేశారు.విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలని,పట్టణ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉండే శాంతి భద్రతల సమస్యలు, రౌడీ షీటర్లు మరియు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్షించి వాటికి గల కారణాలు అడిగి తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. స్టేషన్ నందు పని చేస్తున్న సిబ్బందిని నామినల్ రోల్ ఆధారంగా సిబ్బంది ఏయే ఏయే విధులు నిర్వర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.స్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐ వీరప్రసాద్, ఎస్ఐ అంజయ్య ఉన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం

## - కేశవపట్నం ఎస్సై కొత్తపల్లి రవికుమార్

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్నటు వంటి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని కేశవపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గాజుల నందన్ అలియాస్( చోటు )స్మారకార్థం క్రీడ ఫోటోలను తల్లిదండ్రులు గాజుల రమాదేవి శ్రీనివాస్, నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ఆరంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్టంత ఎదిగినటువంటి నందన్ ఆకస్మికంగా మృతి చెందడం ఆ తల్లిదండ్రులను, బంధువులను స్నేహితులను ఎంతో బాధిస్తుందని అన్నారు. నందన్ మృతి చెందడం విచారకరమని ఆయన అన్నారు. నందన్ భౌతికంగా మన మధ్యన లేకున్నప్పటికీ ఆయన జ్ఞాపకాలు మన కళ్ళ ఎదుటే కదలాడుతాయని అన్నారు. నందన్ స్వయంగా క్రికెట్ క్రీడాకారుడు కావడంతో ఆయన స్మారకర్థం నిర్వహిస్తున్న ఈ పోటీల్లో



పాల్గొంటున్న క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ప్రతి ఆటలో గెలుపు ఓటములు సహజమేనని అన్నారు.అంతకుముందు గాజుల నందన్ ఆత్మ శాంతించాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.అలాగే గాంధీజీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి అతిధులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొప్ప గోని బసవయ్య గౌడ్, టిపిసిసి, మాజీ జెడ్పిటిసి, సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ ,మానకొండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి గుర్రం రామస్వామి, పాఠశాల హెచ్ఎం సుభాష్, పాఠశాల కమిటీ శాసనసభ్యులకు ఓంకారం, మాజీ సర్పంచ్ గోడిశాల రాజ్ కొమురయ్య, బండారి స్వప్న తిరుపతి, మాజీ ఎంపిటిసి బొంగోని తిరుపతి గౌడ్, మాజీ ఎంపిటిసి మండల బిజెపి అధ్యక్షులు ఏనుగుల అనిల్, మండల కాంగ్రెస్, బిఆర్ఎస్ గంట మహిపాల్, మాజీ ఉపసర్పంచ్ గజ్జలి హనుమంతు, మాజీ సర్పంచ్ కీసరి సుజాత సంపత్, గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు వంగ బిక్షపతి, గాజుల జయరాములు, గుర్రం శ్రీనివాస్, రైస్ మిల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్ల ఐలయ్య, జిల్లా కార్యదర్శి వంగ జనార్ధన్, మండల అధ్యక్షుడు తణుకు ప్రభాకర్, వ్యాపారులు అల్లంకి తిరుపతయ్య, అల్లంకి మనోహర్, వంగ సత్యనారాయణ, టీడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, సీనియర్ క్రీడాకారులు మోత్కూరు శ్రీనివాస్, కొత్తపల్లి రవీందర్, వంగోజు సంపత్, ఆర్గనైజర్లు గుర్రం సాయి, గౌడిశాల వంశీ, గాజుల కుమార్, పావురాల పవన్, వంగ సాయిరాం, బొంగోని సాయిరాం, గ్రామ క్రీడాకారులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య, బోయినపల్లి**



సిరిసిల్ల, కరీంనగర్ ప్రధాన రహదారి వెంబడి ఉన్న వెంకట్రావుపల్లి వద్ద ఉన్న సర్కిల్‌ను బుధవారం వేములవాడ ఏఎస్పీ, రూరల్ సి.ఐ,బోయినపల్లి ఎస్.ఐ లతో కలసి సందర్శించి అక్కడ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు అడిగి తెలుసుకొని అట్టి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేసిన ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) ప్రమాదాలకు గల కారణాలు,వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాదల నివారణ చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్లపై, మూల మలుపుల వద్ద, అప్రోచ్ రోడ్ల వద్ద భారీ కేడ్స్, రబ్బర్ స్టిప్స్, సైన్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్స్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ పృథ్వీందర్ గౌడ్ ఉన్నారు.

## మహాత్మానగర్‌లో గ్రామసభ

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలో బుధవారం జరిగిన గ్రామ సభలో మొదట గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీకి పూలదండ వేసి గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామపంచాయతీలోని బతుకమ్మ ఆడేటువంటి ప్రదేశాలలో పారిశుధ్యం అలాగే విద్యుత్ దీపాలు అమర్చాలని తీర్మానం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మహాత్మానగర్ గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ జవహర్, గ్రామపంచాయతీ సిబ్బంది బొబ్బిలి అఖిల్, జాంగిర్, అంజి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో పుట్టిన ఒక గొప్ప సామాజిక విప్లవవాది గాంధీ

**సూర్య, కరీంనగర్ జిల్లా**



కరీంనగర్‌లోని గాంధీ రోడ్డు వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి బీజేపి నాయకులు పొలసాని సుగుణాకర్ రావు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ రోజు మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటుటుంది మన దేశంలో పుట్టిన ఒక గొప్ప సామాజిక విప్లవవాది సామాజిక సంస్కర్తా తాను స్వయంగా ఆచరించి ఇతరులకు ఆచరించాలని తెలిపిన మహనీయ వ్యక్తి ప్రపంచం మానవాళికి భారతదేశంలోని మూలాలైన అహింసా సత్యాగ్రహం నినాదాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీ మహాత్మా గాంధీ అని అన్నారు .

## బాలిక కుటుంబానికి ప్రణవ్ బాబు పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల డెంగ్యూ జ్వర లక్షణాలతో గుండె వైఫల్యం చెందడంతో మృతి చెందిన హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ కు చెందిన రావుల రిషిత కుటుంబాన్ని బుధవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సందర్శించి పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీలలో గ్రామసభలు

**సూర్య, వీణవంక**



గాంధీ జయంతిని పురస్కరించుకొని వీణవంక మండలంలోని అన్ని గ్రామపంచాయతీల యందు గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో పారిశుధ్య కార్మికులను సన్మానించడం, గ్రామపంచాయతీకి వచ్చిన ఆదాయ, వ్యయాలను చదివి వినిపించడం, జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా కొత్త జాబ్ కార్డులు, లేబర్ బడ్జెట్ ప్రణాళిక తయారు చేయడం, సెప్టెంబర్ 17 తేదీ నుండి అక్టోబర్ 2 వరకు అన్ని గ్రామపంచాయతీలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మానవహారం, శ్రమదానం, పారిశుధ్య కార్యక్రమాలు, మంచినీటి ట్యాంకుల శుభ్రత, అమ్మ పేరు మీద ఒక చెట్టు నాటడం, నర్సరీ నిర్వహణ, పారిశుధ్య కార్మికుల యొక్క ఆరోగ్య సమస్యల కోసం వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేయించి హెల్త్ కార్డులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్, మండల పంచాయతీ అధికారి ఆర్. సురేందర్ కుమార్, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు కె. శ్రీధర్, ఉపాధి హామీ ఏపీఓ జి. స్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బంది, పంచాయతీ ఆపరేటర్లు పాల్గొని విజయవంతం చేశారు.

## బతుకమ్మ వేడుకలు ప్రారంభం

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి తెలంగాణ ప్రజల సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు కన్నుల పండుగగా జరగనున్నది మొదటిరోజున ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు మహిళలు యువతులు చిన్నారులు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. పట్టణంలోని శివాలయం తో పాటు వివిధ ఆలయాల ఆవరణలో మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకొని బతుకమ్మ ఆటపాటలతో గౌరీదేవిని కొలిచారు మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సౌండ్ బాక్స్‌లలో వస్తున్న పాటలకు అనుగుణంగా కోలాటం ఆడుతూ అమ్మవారిని కొలిచారు. ఆలయాలలో విద్యుత్ దీపాలతో పాటు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. జమ్మికుంట సిఐ వరగంటి ఆధ్వర్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## తెలంగాణ కళాకారుల వేదిక సంక్షేమ సంఘం ఎన్నిక

**సూర్య, చిగురు మామిడి**



చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో తెలంగాణ కళాకారుల వేదిక సంక్షేమ సంఘం బుధవారం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళాకారుల సంఘ రాష్ట్ర జిల్లా నాయకుల ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షునిగా అందే కొనింటి సంపత్ గౌరవ అధ్యక్షులుగా అందే పోషయ ఉపాధ్యక్షులుగా అందే నడిమింటి పోచయ్య కన్నం చంద్రయ్యలను కార్యదర్శిగా అందే రాయమల్లు ప్రధాన కార్యదర్శిగా అంతే అన్మయ్య కోశాధికారిగా కొంకట రాజయ్య సహాయ కార్యదర్శిగా అందే బక్కోల వెంకయ్య సహాయ కార్యదర్శిగా కనకం స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు అందే బాలయ్య అందే రాజయ్య అందే లక్ష్మయ్య కనకం శంకర్ అందే సంపత్ కనకం యాదయ్యలు తెలిపారు. వీరిని కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పిటిసి అందే స్వామి అన్నాడు మల్లికార్జున్రెడ్డి కలవల చంద్రారెడ్డి బాయికాడి బాబు తదితరులు అభినందించారు వీరి ఎన్నిక లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## అంబాల్‌పూర్ గ్రామ పంచాయితీలో గ్రామసభ

**సూర్య, శంకరపట్నం**



పల్లె ప్రగతి కోసం గ్రామసభల నిర్వహణ కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలు బుధవారం నాడు అంబాల్ పూర్ గ్రామపంచాయతీలో కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు, ప్రజల సమక్షంలో గ్రామసభలు నిర్వహించి ఉపాధి పనులు ఎంపిక గ్రామాభివృద్ధికి తీసుకోవ లసిన చర్యలపై బహిరంగగా చర్చించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్, ఉపాధి హామీ సిబ్బంది మహిళలు వివిధ పార్టీల నాయ కులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకోవాలి

**సూర్య, కరీంనగర్ జిల్లా**



ఉదయం అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న సుగుణాకర్ రావు పలువురిని కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. చాలా మంది గతంలో ఓటు వేశాము నమోదు ఉందని భావిస్తున్నారు కానీ గతంలోనివి ఓటర్ లిస్టులో ఉండవని కావున మళ్లీ అందరూ కూడా ఓటర్ లిస్టులో నమోదు చేసుకోవాలని అందుకుగాను కనీస డాక్యుమెంట్స్ డిగ్రీ పాసై ఉండాలి ఓటర్ గుర్తింపు కార్డు ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో గ్రాడ్యుయేట్స్ అందరూ కూడా ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు.విస్తృతంగా వాకర్స్‌ను కలిసి ప్రచారం చేశారు.

## కరెంట్ షాక్‌తో గ్రామపంచాయతీ కార్మికునికి గాయాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గుండేటి రజిని లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆ క్రమంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా వీధి దీపాలు మార్చే కార్యక్రమంలో విద్యుత్ షాక్ కొట్టడంతో స్తంభం పై నుండి పడటంతో తీవ్ర గాయాలు కాగా వెన్నెముకకు దెబ్బలు తాకి శరీరం కాలిపోయింది. హుటాహు టిన స్థానికులు 108 కు సమాచారం ఇచ్చి హాస్పటల్ కి తరలించారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి లైన్ మెన్‌కి న్యాయం జరగాలని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్, ప్రజలు, యువత, ప్రజా ప్రతినిధులు కోరారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య-మానకొండూర్**



మానకొండూర్ నియోజవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో బాపూజీ 155వ జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, నాయకులు జడల రమేష్, కొండ్ర సురేష్, వరహాల చారి, బండి మల్లేశం గౌడ్, ఎరవేని రామాంజయ్య, నరేష్, సహదేవ్, మహేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూయల్ సెల్ పరిశ్రమల ఏర్పాటుకు జపాన్ కంపెనీలకు ఆహ్వానం

**-తోషిబా పరిశ్రమ సందర్శన, పెట్టుబడులకు, ఉమ్మడి భాగస్వామ్యానికి ఆహ్వానం**

**-ఇకపై ఆర్టీసీ లో అన్ని ఎలక్ట్రిక్ వాహనాలే**

**-ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్స్ ప్రపంచానికే ఆదర్శం.**

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**-జపాన్ దేశంలో రెండో రోజు బిజీ బిజీ గా గడిపిన భట్టి**



**సూర్య, సెంటినరీ కాలనీ**

జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం నాడు తోషిబా ప్రధాన కార్యాలయం మరియు పరిశ్రమల సందర్శన, ఫ్యూయల్ సెల్ విభాగాల ఏర్పాటు, తదితర అంశాలపై సమావేశాలతో బిజీ బిజీగా గడిపారు. ఉదయం 8.00 గంటలకు ఆయన టోక్యో నగరం నుండి బయలుదేరి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రానిక్ మరియు ఎలక్ట్రికల్ ఉత్పత్తుల దిగ్గజ కంపెనీ తోషిబా వారి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరాం, భారత రాయబార కార్యాలయ అధికారులు బన్సల్ దేవజాని సందర్శనలో పాల్గొన్నారు. తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి హిరోషి కనేట, వైస్ ప్రెసి డెంట్ షిగే రిజో కవహర, కనేట తదితర ఉన్నతాధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తుల సేవలను వారు వివరించారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తి కంపెనీ అయిన తోషిబా ఇప్పుడు పర్యావరణహిత సోలార్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉందని వివరించారు. ముఖ్యంగా, సోలార్ విద్యుత్తులో వినియోగించే ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ, ఫ్యూయల్ సెల్ ,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ, శక్తివం తమైన జనరేటర్లు, జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీలను వృద్ధి చేశామని సంబంధిత వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ కూడా పెద్ద సంఖ్యలో కావలసి ఉందని, అలాగే రానున్న కాలంలో ఫ్యూచర్ సిటీ లో ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుంది కనుక రాష్ట్రంలో సంబంధిత యూనిట్ లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు. విద్యుత్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే ఆధునిక జనరేటర్లు, విద్యుత్ పొదుపు మరియు నిల్వ ఉత్పత్తులు, విద్యుత్ వాహనాల బ్యాటరీలు, సంబంధిత సేవలు తెలంగాణలో అవసరమై ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులతో తరలి రావాలని ఆయన సూచించారు. తెలంగాణను ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఫ్యూచర్ సిటీ లో గ్రీన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ కు అగ్రస్థానం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులు అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలు గా రూపుదిద్దాలని భావిస్తున్నామని, ఈ నేపథ్యంలో తోషిబా సేవలు అవసరమవుతాయన్నారు. అలాగే సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా బొగ్గుతో పాటు లిథియం వంటి ఇతర ఖనిజ తవ్వకాల లోనికి ప్రవేశించనున్నదని, లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సింగరేణితో కలిసి ముందుకు పోవచ్చని సూచించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- పోలాడి రామారావు**



**సూర్య మానకొండూర్**

మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని ఇది సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సీనియర్ సిటిజన్ రైతు ప్రజా సంఘాల నాయకుడు పోలాడి రామారావు అన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల పరిధిలోని వన్నారం గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతి స్పెషల్ ఆఫీసర్ మండల పంచాయతి రాజ్ ఏ. ఇ వెంకన్న ఆధ్వర్యంలో గ్రామ పంచాయతి ఉద్యోగులు, పారిశ్యుధ్య కార్మికులు, గ్రామస్థుల తో కలిసి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించి ప్రధాన రహదారి లో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు పచ్చదనం పరిశుభ్రత పాటించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇది సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు స్వీకరించాలని పోలాడి రామారావు అన్నారు. ముందుగా గ్రామ పంచాయతి కార్యాలయం ముందు మహాత్మా గాంధీ155వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ జీ అహింస, శాంతియుత మార్గం ద్వారా భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించారని, సత్యం, అహింస అనే ఆయుధాలతో భారతదేశానికి బ్రిటీష్ వారినుండి విముక్తి కలిగించిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ వెంకన్, పంచాయతి సెక్రటరీ శారద,గ్రామ మాజీ సర్పంచ్ బాకారపు శ్రీనివాస్, గ్రామ కారోబర్ అంజయ్య, ఆంగనివాడి టీచర్ మౌనిక, సీ, ఏ రేణుక, ఆశా వర్కర్ శారద పంచాయతి ఉద్యోగులు, ఉపాధి హామీ ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పండగ బతకమ్మ వేడుకలను వైద్య సిబ్బంది ఘనంగా నిర్వహించారు,రంగురంగుల పువ్వులతో బతుకమ్మను అలంకరించి ఆటపాటలతో వైభవంగా బతుకమ్మ పూజిస్తూ నృత్యాలు చేస్తూ ఆనందంతో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది గ్రామాల జేఎన్ఎంలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అంబరానంటిన ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**సూర్య, ఇల్లందకుంట**



తెలంగాణలో పూలను దైవంగా ఆరాధించే బతుకమ్మ పండుగలో మొదటి రోజైన ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలను ఇల్లందకుంట మండలంలోని అన్ని గ్రామాలలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఆశ్వయుజ మాసం ఆరంభం అమావాస్య రోజు నుంచి బతుకమ్మ వేడుకలను తొమ్మిది రోజులపాటు మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. బతుకమ్మను పేర్చడానికి మహిళలు భక్తి భావంతో పవిత్ర మనసుతో ఒకరోజు ముందే పూలను తెచ్చి నీళ్లలో వేసి ఉంచుతారు. అలా పూలు నిద్ర చేస్తాయి. పూలను అంచలంచెలుగా సమానంగా ఉండేలా పేర్చడం కోసం కొందరు మహిళలు కత్తెర లేదా నోటితో కొరకడంతో అప్పట్నుండి పెత్రమాస సందర్భంగా ఆడే బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మ అంటారని చెబుతారు. బతుకమ్మలను పేర్చిన అనంతరం మహిళలు నూతన వస్త్రాలను ధరించి గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రదేశంలో వాటిని ఉంచి, వాటి చుట్టూ చప్పట్లు కొట్టుకుంటూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ.... తిరుగుతూ తీరొక్క పాటలతో గౌరీదేవి ని కొలుస్తారు. వాయనం గా తమలపాకులు, తులసి ఆకులు ఇచ్చుకుంటారు. అమావాస్య రోజు నుంచి 9 రోజులపాటు బతుకమ్మ సంబరాలను జరుపుకుంటారు.

## భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగ

**సూర్య, వీణవంక**



తొలిరోజు రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ శోభ ఉట్టిపడింది. బతుకమ్మ పండుగలో మొదటి రోజైన ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు ఆహ్లాదంగా సాగు తున్నాయి. వీణవంక మండలం లోని ఊరూ వాడా రంగురంగుల పూలను ఒద్దికగా పేర్చి బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు ఆడి పాడుతున్నారు. పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా గ్రామాలన్ని బతుకమ్మలతో, ఆడపడుచులతోనూ మురిసిపో యాయి. మహిళామణుల పండుగగా పిలుచుకోనే బతుకమ్మలో సందడిగా ఆడిపాడుతున్నారు. బతుకమ్మ పండుగలో మొదటిరోజైన ఎంగిలిపువ్వు బతు కమ్మ వేడుకలు ఆహ్లాదంగా సాగుతున్నాయి. తీరొక్క పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు ఆడి పాడుతున్నారు. తెలంగా ణలో మహిళలకు మహా ఇష్టమైన పండుగ బతుకమ్మ వేడుక. ఆదిపరా శక్తిని అరవిరిసిన సుమాల్లో దర్శిస్తూ, పాటలతో ప్రస్తు తిస్తూ పరవశించిపోతారు. 9 రోజుల ఈ వేడుకలో తంగేడు, జిల్లేడు, గునుగు, బంతి, చేమంతి ఇలా ఎన్నెన్నో కుసుమాలు ఈ పండుగ కోసమే పూశాయా అనిపిస్తాయి.



## మత్తుతో యువత జీవితాలు చిత్తు

**-మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా 2కె రన్**

**సూర్య, హుజురాబాద్**



దేశ పునర్ నిర్మాణంలో పాలుపంచుకోవలసిన యువత మత్తుకు బానిసైతే వారి జీవితాలు చిత్తవుతాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. బుధవారం గాంధీ జయంతి రోజున నేషనల్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2కె రన్ జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ సిఐ తిరుమల్ గౌడ్ జెండా ఊపి మారథన్ రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి ఆరోగ్యాలను పాడు చేసుకుని జీవితాలు సర్వనాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువతలో మార్పు రావడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సామాజిక బాధ్యతగా సాహితీ ఫౌండేషన్ ముందుకు రావడం ప్రశంసించదగినదని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక మాట్లాడుతూ చదువుకునే సమయంలో చాలా మంది విద్యార్థులు మత్తుకు బానిసై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. యువత సన్మార్గంలో పయనించినప్పుడే మన దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. మంచి కార్యక్రమాలు ఎవరు చేపట్టిన వారికి తమ తోడ్పాటు ఉంటుందని అన్నారు. ఫైర్ స్టేషన్ నుండి బస్ డిపో క్రాస్ రోడ్ వరకు పరుగు పందెం నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పైల్ల వెంకటరెడ్డి, సాహితి ఫౌండేషన్ వైస్ చైర్మన్ కొలిపాక రమేష్, ఫౌండేషన్ అధ్యక్షులు ఏనుగు మహిపాల్ రెడ్డి, కో ఆర్డినేటర్లు కొండం శ్రీధర్ రెడ్డి, సంతోష్, మహమ్మద్ అంకూస్, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి, మహేష్, ప్రశాంత్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి మథిన్, వేణు, కొలిపాక సారయ్య, వేల్పుల రత్నం, మక్కపెల్లి రమేష్, రవీందర్ బాబు, భూసారపు శంకర్, జెకె ప్రభాకర్, వెంకట్రాజం, ప్రభాకర్ రెడ్డి, సంజీవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ

**సూర్య - మానకొండూర్**



'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అం టూ బుధవారం సాయంత్రం 'ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు' ఘనంగా ప్రారంభం అయ్యాయి.తొలిరోజు వేడుక ల్లో భాగంగా తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. మానకొండూర్ మండలంలోని పలు గ్రామాలలో మహిళలు ఒకచోట చేరి 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములో సందమామ 'చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు.ఆయా గ్రామాలలో మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు స్థానిక అధికారులు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు.

## కొత్తగట్టులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని కొత్తగట్టులో బుధవారం నాడు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు వృద్ధులకు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు తాసిల్దార్ బత్తుల భాస్కర్, ఇంచార్జ్ ఎంపీడీవో ప్రభాకర్, ఏఎస్ఐ సుధాకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొప గోని బసవయ్య గౌడ్,నాయకులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, దేవాలయ చైర్మన్ మల్లారెడ్డి సింగిల్ విండో చైర్మన్ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ ముఖిరాల కిషన్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి, కీసర సంపత్, సతీష్ రెడ్డి, బోడ సుధాకర్, రాజిరెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# బంగారం దొంగల అరెస్ట్

## - కరీంనగర్ టౌన్ ఏసీపి జి.నరేందర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ పట్టణంలో ఇటీవల తాళం వేసి ఉన్న ఇంట్లోని బంగారం దొంగలించిన దొంగలను పట్టుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని కరీంనగర్ టౌన్ ఏసీపి జి.నరేందర్ తెలిపారు.బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తేదీ 24- 9 -2024 రోజున ఉదయం పిట్టల లహరి ప్రగతి నగర్ లో గల తన ఇంటికి తాళం వేసి కరీంనగర్ షాపింగ్ కి వెళ్లి తిరిగి మధ్యాహ్నం 2: 30 గంటలకు తన ఇంటికి రాగా తన ఇంటి వెనకాల గల తలుపులు తీసి ఉండడం గమనించినది .తన ఇంటిలోకి ఎవరైనా వచ్చి వెళ్ళారేమోనని తన ఇంటిలోకి వెళ్ళి చూడగా ఇంటిలో గల బంగారు ఆభరణాలు దాదాపు 187- గ్రాముల గోల్డ్ ఆభరణాలు చూసుకోగా అవి తాను పెట్టిన చోట కనిపించకపోయేసరికి అలాగే ఇల్లు మొత్తం వెతికినప్పటికీ దొరకకపోయేసరికి 100 డయల్ కి ఫోన్ చేసి ఇట్టి సమస్యను పోలీసులకు తెలుపగా సంఘటన స్థలానికి చేరుకున్న కరీంనగర్ టూ టౌన్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి నారు.తర్వాత బంగారం తన ఇంటిలో దొరకకపోయేసరికి పిట్టల లహరి ఫిర్యాదు మేరకు కరీంనగర్ టూ టౌన్ నందు టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. విజయ్ కుమార్ %జతీ. చీశీ. 589/2024 ఖ/ం: 305 దీచీూ% కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఏసీపీ కరీంనగర్ టౌన్ ఆదేశాల మేరకు తేదీ: 24- 9 -2024 రోజునుండి తేదీ: 2- 10- 2024 రోజు వరకు ప్రత్యేక బృందాల ద్వారా ఇట్టి ఏరియాలోని సీసీ కెమెరాలు, అనుమానితులను విచారిస్తున్న క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు తేదీ: 02- 10- 2024 రోజున త్రిపురాని లహరిఏశిరీష చిలుకాని రాజశేఖర్ అను వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు పైన తెలిపిన ఆభరణాలను, బాధితురాలి ఇంటిలోనుండి పథకం ప్రకారం త్రిపురాని లహరి అను నామే చిలుకాని రాజశేఖర్ ను ఇంటిబయట ఉంచి వారి ఇరువురి పథకం ప్రకారం ఆమె బాధితురాలి ఇంటిలో నుండి బంగారు ఆభరణాలను దొంగలించి తన ఇంటిలో దాచిపెట్టుకొని చిలుకని రాజశేఖర్ ను మంచిర్యాలకు పంపించినది. తర్వాత వారు దొంగలించిన బంగారు ఆభరణాలను విక్రయి ంచుటకు కరీంనగర్లోని ముఖరాంపురలోగల గీతాభవన్ చౌరస్తా నందు తిరుగుచున్నామని వారు ఒప్పుకొనగా కరీంనగర్ టూ టౌన్ సిఐ పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి అట్టి బంగారు ఆభరణాలు మొత్తం 187- గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకొని, అట్టి ఇద్దరు నేరస్థులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించామని కరీంనగర్ టౌన్ ఏసీపి - జి.నరేందర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో కరీంనగర్ సి.సి.ఎస్ ఏసీపి కాశయ్య , కరీంనగర్ సిఐ పి విజయ్ కుమార్, ఎస్సై డి. చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ సురేంద్ర పాల్ సింగ్, కానిస్టేబుల్ అనిల్ , మహిళా కానిస్టేబుల్ కవిత పాల్గొన్నారు. ఈ కేసును చేధించి నేరస్థులను పట్టుకొనుటలో కృషి చేసిన ఎస్సై డి. చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ సురేంద్రపాల్ సింగ్ ,కానిస్టేబుల్ అనిల్, మహిళా కానిస్టేబుల్ కవితను ఉన్నతాధికారులు అభినందించారు.

## కాంగ్రెస్‌లో చేరిన బుర్ర కుమార్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన 28వ వార్డు బిఆర్ఎస్ నాయకులు బుర్ర కుమార్ గౌడ్ బుధవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ పతాకాన్ని కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, నాయకులు కాజీపేట శ్రీనివాస్, పుష్పలత, మేకల తిరుపతి, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, సొల్లు దశరథం తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోతి రాంపూర్ వద్ద గల గాంధీ విగ్రహానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూలమాల వేసి మహాత్మా గాంధీ అహింసా మార్గంలో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడానికి ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్,ఎం డి తాజ్,చర్ల పద్మ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల నర్సయ్య,కాశెట్టి శ్రీనివాస్,టెల భూమయ్య,కోడూరి రవీందర్,దిలీప్ కుమార్,చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**




తెలంగాణ పల్లెల్లో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో, సంతోషాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బతుకమ్మ పండుగ మొదటిరోజున ఎంగిలిపూల బతుకమ్మగా జరుపుకోవడం అనావాయితీ. ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో మహిళలు సాయంత్రం బతుకమ్మలను తలపై పెట్టుకుని పట్టణంలోని శివాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ బతుకమ్మ చుట్టూ బతుకమ్మ.... బతుకమ్మ.... ఉయ్యాలో.... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ పాటలు పాడుతూ ఆడుకున్నారు. అనంతరం గౌరమ్మ తల్లిని తమ కుటుంబాన్ని, మాంగల్యాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ అధికారులు



ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. శివాలయం వద్ద రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. విద్యానగర్ లో, సిద్ధార్థ నగర్ లో బతుకమ్మల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. పండుగను పురస్కరించుకొని బోర్నపల్లి, కొత్తపల్లి లలో బతుకమ్మల కోసం ఏర్పాట్లు చేశారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను సిఐ తిరుమల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిపారు.

## పోలీస్ స్టేషన్‌లో నాగు పాము కలకలం

**సూర్య శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో బుధవారం నాగుపాము కలకలం రేపింది.విధుల్లో ఉన్న హెూంగార్డ్ గమనించి పోలీస్ స్టేషన్ లో ఉన్న పోలీస్ సిబ్బంది నాగుపామును గమనించిన వెంటనే పామును వెళ్లగొట్టే సమయంలో స్టేషన్ ఆవరణంలో నిలిపి ఉన్న ఓ బైక్ లో పాము చొరబడింది పోలీసులు పామును ఎంత వెతికిన బయటకి రాలే దాంతో పోలీసులు రాత్రి పగలు పాముల వస్తుంటే పోలీసులు భయాందోళన కు గురవుతున్నారు. పోలీసులు వెంటనే స్నేక్ స్నాచర్కు సమాచారం అందించారు సొసైటీ వారు పామును రిస్క్యూ చేశారు.దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వాటర్ డిస్పెన్సర్ బహుకరణ

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ముషం శ్రీనివాస్ బుధవారం పది వేల రూపాయల వాటర్ డిస్పెన్సర్ ను బహుకరించారు. ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కల్పించడానికి ప్రైవేటులో వైద్యం చేయించుకునే శక్తి ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రిలో తన భార్య డెలివరీని ఆయన చేయించారు. తన పాప గుర్తు కోసం ఆసుపత్రికి వాటర్ డిస్పెన్సర్ ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆర్ఎంఒ డాక్టర్ సుధాకర్ రావు, శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గోషికొండ రాజ్ కుమార్, చేరాల రవితేజ పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బుధవారం హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజలు, అధికారులు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గందె రాధిక, కమిషనర్ ఎస్. సమ్మయ్య, రెవెన్యూ కార్యాలయంలో పలువురు అధికారులు జాతిపిత గాంధీ చిత్రపతానికి పూలమాలలు నివాళులు అర్పించారు. కేసీ క్యాంపులో ని గాంధీ విగ్రహానికి చైర్ పర్సన్ రాధిక పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయ సమీపంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

### -కాంగ్రెస్ కార్యాలయంలో...

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా ఆచరించాలని అన్నారు. గ్రామ స్వరాజ్యమే రామరాజ్యంగా జాతిపిత భావించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు, కాజీపేట శ్రీనివాస్, పుష్పలత, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ మా బడి బతకమ్మ సంబరాలు

**సూర్య శంకరపట్నం**



మండల కేంద్రములోని తెలంగాణ మోడల్ పాఠశాలలో సంస్కృతిక వారసత్వ పండగ బతుకమ్మను మా బడి బతకమ్మ పేరున మంగళవారం నాడు ముందస్తు బతకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు గునుగు బంతితో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా ముస్తాబు చేసి పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులు డీజే పాటలు నృత్యాల తో విద్యార్థులు తరగతుల వారిగా పాఠశాల సాంస్కృతిక విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ మహేందర్, వనజ, జ్యోతి, ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ విసరిత, పసుపు కుంకుమలతో గౌరమ్మను బతుకమ్మను పూజించి కొబ్బరి కాయలు కొట్టి ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు అనంతరం చెరువులో బతుకమ్మ నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు ,మధుకర్, రమణారెడ్డి, సతీష్ కుమార్, శివ, శంకర్, కనక లక్ష్మి ,సంధ్యా, రాధ, నాగమణి ,ఫర్ వన్, ఎస్ రజిత, ఆర్ రజిత, అనిత, స్వప్న ,రజిని ,నిర్మల ,తిరుపతి, మోహన్ ,సురేష్, నాన్ టీచింగ్ స్టాఫ్ సమ్మయ్య, ఓదెలు, పోచమ్మ తో పాటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా బతుకమ్మ ఉత్సవ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మకు చాలా ప్రత్యేకత ఉన్నదని, విశిష్టత కలిగిన పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.ఇతర అతిధులతో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ మైదానంలో వేడుకగా నిర్వహించినటువంటి "అల్ఫోర్స్ బతుకమ్మ ఉత్సవ్" కు ముఖ్య అతిధిగా హాజరైనారు. ప్రారంభానికి ముందు వారు జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ,దుర్గామత విగ్రహానికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ చాలా గొప్పగా జరుపుకుంటారని, ప్రేమ అప్యాయత వెదజల్లుతుందని చెప్పారు. ప్రత్యేకంగా పల్లెలలో ఈ పండుగను చాలా వేడుకగా సామూహికంగా జరుపుకుంటారని తెలుపుతూ ఈ వేడుకను 9 రోజులపాటు వివిధ రకాల బతుకమ్మలతో నిర్వహించి ఆ దుర్గామాత ఆశీస్సులు పొందుతారని చెప్పారు. పార్వతి నుంచి శివలింగాన్ని వేరుచేసినందుకు గాను తమ దుఃఖాన్ని తెలియజేయడానికి మెరుపర్వతంలా పూలను పేర్చి బతుకమ్మను జరపడం తరతరాలనుండి వస్తుందని చెప్పారు. వేడుకలలో భాగంగా అడిన కోలాట, పాడిన బతుకమ్మ పాటలు చాలా అలరింప చేసాయి. సుమారు 300 మంది ఉపాధ్యాయినిలు వివిధ రకాల బతుకమ్మలతో పాల్గొని భక్తి ప్రపత్తులను చాటారు. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ గ్రూప్ అఫ్ స్కూల్స్, కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయినిలు, తల్లితండ్రులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## సహనం, సన్మార్గమే మంచి జీవితానికి సూచికలు

### - న్యాయమూర్తి అలేఖ్య

**సూర్య, హుజురాబాద్**




మనిషి తన జీవితంలో సహనం కోల్పోవద్దని సన్మార్గంలో నడవాలని, మంచి జీవితానికి సూచికలుగా వీటిని భావించాలని హుజురాబాద్ కోర్టు న్యాయమూర్తి పాలడుగు అలేఖ్య అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని సబ్ జైలులో గాంధీ జయంతి సందర్భంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షణికావేశంలో మనం చేసిన తప్పులు మన జీవితానికి ముప్పుగా పరిణమిల్లుతాయని అన్నారు. అహింస తోనే ఆయన మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన విషయాన్ని మరిచిపోరాదని అన్నారు. అనంతరం సబ్ జైల్ పర్యవేక్షణ అధికారి నాంపల్లి దేవేందర్ మాట్లాడుతూ గాంధీ మార్గమే నేటి తరానికి ఆదర్శంగా ఉండాలనిఅన్నారు. హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ మనిషి పశ్చాత్తాప పడ్డప్పుడు జీవితంలో మార్పు వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ కమిటి జాతీయ అధ్యక్షులు, ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన కవితను సత్యం గౌడ్ న్యాయమూర్తి అలేఖ్యకు బహుకరించారు.

# సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ సీరియస్

- రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టినా, ఫ్వార్వర్డ్ చేసినా జైలుకే
- మారణాయుధాలతో ఉన్న ఫోటోలను ప్రొఫైల్ డీపీ గా పెట్టుకోవడం నేరం
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్



**సూర్య-గోదావరిఖని**

సామాజిక మాధ్యమాల్లో చట్ట వ్యతిరేకంగా, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అటువంటి పోస్టులు పెట్టే వారిని గుర్తించి చట్ట పరిధిలో కేసులు నమోదు చేసి అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ హెచ్చరించారు. కొంతమంది ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సాప్, యూట్యూబ్, ఇతర సోషల్ మీడియా వేదికగా పలువురు రాజకీయ పార్టీల నేతలను టార్గెట్ చేసుకొని పోస్టులు పెట్టడం జరుగుతుందని, అదేవిధంగా దేవుళ్ళకు సంబంధించి ఒక మతాన్ని, ఆ మతానికి సంబంధించిన ప్రముఖులను టార్గెట్‌గా చేసుకొని పోస్టులు పెట్టడం తమ దృష్టికి వచ్చినట్లు పేర్కొన్నారు. మరి కొంతమంది వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ప్రజలను ధర్నాలు, రాస్తారోకోలు, గొడవలకు ఉసిగొల్పుతున్నారని, దీంతో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం అయ్యే ప్రమాదం ఉన్న దృష్ట్యా పోలీస్ శాఖ నుండి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఒక వర్గాన్ని, వ్యక్తులను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లను ప్రచారం చేసినా జైలుకు వెళ్లాల్సి ఉంటుందని సీపీ మరో హెచ్చరించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు, వచ్చిన పోస్టులను ఫార్వర్డ్ చేసేముందు అందులో నిజం ఉందా లేదా అనే విషయాన్ని విజ్ఞతతో ఆలోచించాలని సూచించారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్(ఎస్ఎంటిసి) ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా సోషల్ మీడియా పోస్టులపై మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుందని, ఐపీ అడ్రస్ లు మార్చి ఏమార్చే ప్రయత్నాలు చేసినప్పటికీ చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా వ్యక్తిగత సోషల్ మీడియా ప్రొఫైల్ డిపిలు చట్ట విరుద్ధంగా మారణాయుధాలతో కూడిన ఫోటోలను పెట్టుకోవడం జరుగుతుందని, వాటిని వెంటనే తొలగించాలని పోలీస్ కమిషనర్ కాస్త సీరియస్ చెప్పారు.

## బిల్ కలెక్టర్ పై కలెక్టర్కు ఫిర్యాదు

- 12 గంటలకు వచ్చి 2 గంటలకు వెల్లుడా

**సూర్య ముత్తారం**



బిల్ కలెక్టర్పై కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బొల్లంపల్లి సంతోష్. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి బిల్ కలెక్టర్ మనోజ్ సమయపాలన పాటించడం లేదు. 12 గంటలకు వచ్చి రెండు గంటలకే వెళ్తున్నారని ఉద్యోగ సమయం రెండు గంటలేనా అని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థిర నివాసం వుండడం లేదు. గ్రామ పంచాయతికి సంబంధించిన వస్తువులను కరెంటు వైర్లు అమ్ముకొంటున్నాడని తానే కార్యదర్శిగా వ్యవహరిస్తున్నందున బిల్ కలెక్టర్ మనోజ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.

## మండలంలో గ్రామ సభల నిర్వహణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో, తహసీల్దార్ కార్యాల యంలో, ఎంపిడివో కార్యాలయం లో, మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభలను నిర్వహించారు. గ్రామ సభలో గ్రామ అభివృద్ధి ప్రణాళిక 2025-2026 వ సంవత్సరానికి పనుల ఎంపికకు సంబంధించి చర్చించడం జరిగింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టబోయే పనులకు సంబం ధించి గ్రామ సభలో చర్చించడం జరిగింది. ఉత్తమ సేవలు అందించిన సఫాయి సిబ్బంది ని సన్మానించారు. స్వీయ శుభ్రత కోసం సబ్బులు, నూనె, బలవర్ధకమైన ఆహారం బెల్లం అందించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కె.సతీష్ కుమార్, తహసీల్దార్ బోర్కర్ రామచంద్రరావు, ఎంపిడివో శైలజా రాణి, ఎంపీవో దేవరకొండ ఉమేష్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## నేటి నుంచి మహాలక్ష్మి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**సూర్య మంథని**



దసరా పండుగను పురస్కరించుకొని స్థానిక శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఈరోజు నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఎండోమెంట్ ఈవో రాజ్ కుమార్, ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ లు తెలిపారు. నేటి నుంచి వేదోక్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతా యన్నారు. తొమ్మిది రోజులపాటు అమ్మ వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు కొనసాగుతాయన్నారు. ఈనెల 9న చక్రి భజన,10వ తేదీ గోపాల కల్వలు, రాత్రి దుర్గా జననం కార్య క్రమాలను నిర్వహించడం జరుగుతుంద న్నారు. 9 రోజులపాటు నిరంతరాయంగా భజన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య-సుల్తానాబాద్**



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి నీ పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని గాంధీ నగర్ లోనీ గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లుతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వైశ్య భవన్ అవరణలోని గాంధీ విగ్రహానికి పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, వార్డు కౌన్సిలర్లు అనుమాల అరుణ భాపురావు, రాజయ్య, గోపి, కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, పల్లా సురేష్, సతీష్ రావు ఆర్యవైశ్య సంఘం కొమురవెల్లి భాస్కర్ తో పాటు పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వారాహి రెస్టారెంట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**సూర్య - సుల్తానాబాద్**



గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని వారాహి ఫ్యామిలీ రెస్టారెంట్ యజమాని గుజ్జ విజయ్ రావు ఆధ్వర్యంలో మండలంలోని రేగడిమద్దికుంట గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను బుధవారం సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విజయ్ రావు మాట్లాడుతూ గ్రామస్థాయి క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయాలనే సంకల్పంతో 15 రోజులపాటు క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా 10 వేల రూపాయలు, రెండవ బహుమ తిగా 5 వేలు రూపాయల ప్రైజ్ మనీ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒజ్జ సతీష్, జూపల్లి తిరుమల్ రావు, కంకటి నరేష్, ఆర్గనైజర్లు సాయి కృష్ణ, అలీమ్, వసీంతో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ వేడుకలకు అన్నీ విధాల ఏర్పాట్లకు చర్యలు

**సూర్య,ఇల్లంతకుంట**

మండలంలోని అన్నీ గ్రామాల్లో తెలంగాణ పండుగ అయిన బతుకమ్మ వేడుకలకు అన్నీ విధాలా వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరారు. గ్రామాల్లో పండుగ వాతావరణం వుండేలా విద్యుత్ దీపాలు, గ్రామ కూడలిల్లో బతుకమ్మను అందుకేనేందుకు వీలుగా వుండేలా చేపించాలని, సద్దుల బతుకమ్మలను నిమజ్జనం చేసే స్థానాలను గుర్తించి వసతులు కల్పించాలని కోరారు.

## గ్రామ గ్రామాన ఘనంగ ఎంగిలిపూల వేడుకలు

**సూర్య బోయినపల్లి.**



బోయినపల్లి మండల వ్యాప్తంగా పెత్తర అమావాస్య రోజు నుంచి బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమైనాయి. బుధవారం ఎంగిలిపూల సంబరాలను వనితలు ఘనంగా జరుపుకున్నారు. తొమ్మిదిరోజుల పాటు సాగే బతుకమ్మ వేడుకలు తొలిరోజు అంగరంగవైభవంగా ప్రారంభమైనాయి. ప్రతి వీధీ, వాడవాడ... బతుకమ్మ వేడుకలతో సందడిగా మారింది. రంగురంగుల దుస్తులు ధరించిన మహిళలు, చిన్నారులు, యువతీలు బతుకమ్మలతో ప్రధాన కూడలీల వద్దకు చేరుకొని పాటలు పాడుతూ.. ఆటలు ఆడారు. దీంతో ప్రతి గ్రామం పండుగ వాతవరణం ఏర్పడింది. సాయంకాలమంత బతుకమ్మ ఆటలు ఆడి రాత్రి సమీప చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ముత్తయిదువలు పసుపు, కుంకుమలు, వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు. ఫలహారాలతో గౌరమ్మకు నైవేధ్యం సమర్పించారు. దీంతో తొమ్మిది రోజుల పాటు ప్రతి గ్రామం బతుకమ్మ పండుగలతో కొనసాగనుంది.

## బాపూజీ శాస్త్రీజీలకు ఘన నివాళులు అర్పించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య -కోరుట్ల**



భారత జాతిపిత పూజ్య బాపూజీ,దివంగత మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి ఉత్సవాలను కోరుట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీ రోడ్‌లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ ,లాల్ బహుదూర్ శాస్త్రిలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లాకాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి,కంది బుచ్చిరెడ్డి, కృష్ణ ప్రసాద్, చింత రూపలత, అశోక్, ఖయ్యూం, వసీం, నజ్జు, పోతుగంటి శంకర్ గౌడ్, రిజ్వాన్ పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య బోయినపల్లి**

మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా గ్రామ పంచాయితీ బోయినిపల్లి భూరుగుపల్లి, మనువాడ కార్యాలయంలో ఎంపీడీవో బీమా జయ శీల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి, ప్రతిజ్ఞా చేశారు. గ్రామాల వారిగా మల్టి పర్పస్ వర్కర్స్ లను శాలువాతో సన్మానం చేశారు .స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి లు,గ్రామ పెద్దలు,నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.



# సంప్రదాయ కళలను కాపాడుకోవాలి

## - బతుకమ్మ, బోనాల కోలాటల శిక్షణ శిబిరం ప్రారంభం

**సూర్య, కోనరావుపేట**



సంప్రదాయ కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందనీ పెరల్స్ ఆర్ట్ క్రియేషన్స్ వ్యవస్థాపకుడు సుంకరి శరత్ అన్నారు. మంగళవారం రాత్రి కోనరావుపేట మండలంసుద్దాల గ్రామంలోని బుషివాణి విద్యాలయంలో దసరా, బోనాలు, కోలాటల ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి, మాట్లాడారు. ప్రాచీన సంస్కృతి, ఆచారాలను కాపాడుకోవడంతో టపాటు నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మన పై ఎంతైనా ఉందన్నారు. తెలంగాణలో కళలకు కొదవ లేవనీ, వాటిని ప్రతి ఒక్కరికి దరి చేరేలా ఈ చిన్న ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ పెద్ద పండుగలైనా దసరా, బోనాల పండుగల్లో మహిళలు చేసే కోలాటల నృత్యాలు అందరిని ఆకట్టుకునేలా తీర్చదిద్దడమే ఈ శిబిరం లక్ష్యమన్నారు.ప్రస్తుతం వెస్ట్రన్ కల్చర్తో మన సంప్రదాయలు, కళలు కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందన్నారు. వారం రోజుల పాటు నిర్వహించే శిక్షణ శిబిరం యువతి, యువకులు సద్వినియోగ చేసుకోవాలన్నారు. ఈ శిబిరం విజయవంతం చేసేందుకు మాజీఉపసర్పంచ్ ఎరవెల్లి నాగరాజు రూ.5 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కచ్చకాయల బాలరాజు, ఎరవెల్లి నాగరాజు, ఉప్పుల గంగయ్య, కచ్చకాయల మహేష్, నీరటి సంజీవ్, ఉప్పుల అంజయ్య, మహేష్ యాదవ్, నీరటి రవి, ఎరవెల్లి విజయ్, దొబ్బల నరేష్తో పాటుమహిళలు, బాలికలు పాల్గొన్నారు.

---

## కేటీఆర్ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదు

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కొందరు మంగళ వారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇష్టం వచ్చిన రీతిగా కేటీఆర్ పై అవాకులు చివాకులు చేసి మాట్లాడారని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులకు కేటీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అనేక పనులను ఈ కాంగ్రెస్ నాయకులు మంత్రి కేటీఆర్ తో చేయించుకున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తే మేము పార్టీలోకి రావాలంటే రూ.30 లక్షలతో ఓ పదవిని కూడా డిమాండ్ చేసిన ఘనత ఈ కాంగ్రెస్ నాయకులది అన్నారు.బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. వందల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి సిరిసిల్ల నియోజకవర్గానికి అభివృద్ధి పాటు పడ్డారని తెలిపారు.కనీసం వార్డు మెంబర్ కు కూడా గెలవలేని మీరు మంత్రి కేటీఆర్ ను విమర్శించడం సిగ్గుచేటన్నారు.దమ్ము ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో గెలిచి నిరూపించు అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, మాజీ సర్పంచ్ కొయ్యడ రమేష్, గుండు ప్రేమ్ కుమార్,సిలివేరి చిరంజీవి,పిఎసిఎస్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,బండి జగన్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత మాజీ ప్రధానీ, దేశం గర్వించదగ్గ నాయకుడు,జై జవాన్ జై కిసాన్ అంటూ నిస్వార్థంగా నిరాడంబరంగా ప్రజాసేవలో తరించిన ఆదర్శప్రాయుడు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్,కొండ నరేష్,మోర శ్రీహరి, చొప్పదండి అంజన్న,ఊరగొండ రాజు,గాజుల వేణు,పంపరి అర్జున్, సుంకోజు రమేష్ చారి,చొప్పదండి శ్రీనివాస్, కోడం రవి,తాటిపాముల విష్ణు,వేముల పోశెట్టి, కోడం శ్రీనివాస్,సుంచ ప్రకాష్ పాల్గొన్నారు.

### వరద కాలవలో గల్లంతయిన యువకుని మృతదేహం లభ్యం

**సూర్య, బోయిన్పల్లి**



బోయినపల్లి మండలం దేశాయ్పల్లి వరద కాలువలో గల్లంతైన కొదురుపాక గ్రామానికి చెందిన కిషన్ అనే యువకుడి మృతదేహం బుధవారం లభ్యమైంది. కిషన్ కరెంట్ మోటార్ మరమ్మతు చేస్తుండగా కరెంటు షాక్ తగిలి వరద కాలువలో పడి మంగళవారం గల్లంతయ్యారు. కాగా, బుధవారం ఉదయం కిషన్ మృతదేహం వరద కాల్వలో దొరికిందని ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## బతుకమ్మ పండుగతో పూల సంద్రమైన సిరిసిల్ల

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ఒక్కేసి పువ్వేసి.. చందమామ అంటూ పూలతో తొమ్మిది రోజులు సందడి చేసే పూల పండగ బతుకమ్మ రానే వచ్చేసింది. ఆడపడుచుల సంబరం ఇది తీరొక్క వేడుకలు పూలతో బతుకమ్మ పేర్చుకొని మనసారా కొలిచే తెలంగాణ పండుగ బతుకమ్మ వేడుకలు నేటి నుండి ప్రారంభమవుతున్న వేళ సిరిసిల్ల మార్కెట్ పూలసంద్రమైంది.తెలంగాణ ఆడపడుచులు అత్యంత ఉత్సాహంగా జరుపుకునే వేడుక బతుకమ్మ పండుగ రాని వచ్చేసింది.మహాలయ అమావాస్యతో ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై దుర్గాష్టమి నవరాత్రులతో ముగిసే పండుగ ఈ బతుకమ్మ. నేటి నుండి ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు ప్రారంభమవుతుండగా సిరిసిల్ల మార్కెట్ ఏరియా పూలసంద్రమైంది.తీరొక్క పూలతో సిరిసిల్ల రైతు బజార్ కిటకిటలాడింది. బతుకమ్మకు కావలసిన గునుకపువ్వు,తంగేడు, పట్టుకుచ్చు,చిట్టి చామంతి,బంతి,గుమ్మడి పూలు, గుమ్మడి ఆకులు కొనుగోలు జోరుగా సాగాయి. మంగళవారం రోజున సాయంత్రం నుండి సిరిసిల్ల మార్కెట్ పూల వనమైంది.సకాలంలో వర్షాలు కురవడంతో పూల కొరత లేకుండా పోయింది. పూల రేట్లు కూడా అంతంత మాత్రంగానే పలికాయి.బుధవారం నుండి వాడవాడలో ఆడుకునేందుకు రెండు రోజుల నుంచి పూల సేకరణతో పాటు ఇతర ఏర్పాట్లలో సిరిసిల్లలో సందడి నెలకొంది.

## దుర్గాదేవి విగ్రహాల ప్రతిష్ట నుండీ నిమజ్జనం వరకు బాధ్యతగా కమిటీలు వుండాలి

**- ఎస్సై. కే. శ్రీకాంత్ గౌడ్**

**సూర్య,ఇల్లంతకుంట**



దుర్గాదేవి విగ్రహాల మండపాల ఉత్సవాల నిర్వహణ కమిటీలు ప్రతిష్టాపన నుండీ నిమజ్జనం వరకు ఎలాంటి గొడవలు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో దుర్గ దేవి ఉత్సవకమిటీ,ఆర్గనైజర్లతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో నవరాత్రుల ముగిసే వరకు బాధ్యతగా ఉండి,దుర్గాదేవి నిమజ్జనం శోభయాత్ర లో వెళుతున్న దారిలో విద్యుత్ వైర్లు తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ, లౌడ్ స్పీకర్లకు డిజే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదని,మద్యం సేవించి శోభాయాత్రలో వద్దగాని పాల్గొనరాదని సూచించారు.దుర్గా దేవి ఉత్సవాలు నిబంధనలకు విరుద్ధంగా ఎవరు కూడా వ్యవహరించవద్దని,ప్రతి ఒక్కరూ ప్రతి గ్రామంలో శాంతి యుతంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకుని అధికారులకు పోలీసుశాఖ వారికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు,సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ జయంతి

**సూర్య, బోయినపల్లి**



బోయిన్పల్లి మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్,అంగన్వాడి టీచర్,ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా.. ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు..

**- తీరొక్క పూలతో బతుకమ్మకుపూజలు**

**- బతుకమ్మ పాటలతో హోరెత్తిన గ్రామాలు**

**సూర్య, గంభీరావుపేట**



మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా బుధవారం రోజున మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో...అంటూ వేడుకలను ఆడపడుచులు ప్రారంభించారు. తంగేడు గునుగు బంతి పట్టుకుచ్చు తామర పువ్వు గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. పలు కాలనీలో మహిళలు ఒకే చోట మండల కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద చేరి "ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాములో సందమామ"... చిత్తుచిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికినమ్మో ఈ వాడలోన అంటూ బతుకమ్మ పాటలతో ఆడి పాడారు.. వాడ వాడల బతుకమ్మ డీజే పాటలతో హోరెత్తించారు. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు.

## ఎంగిలి పూల బతుకమ్మ....

**సూర్య, కోనరావుపేట**



తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కోనరావుపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో యువతులు, మహిళలు,చిన్నారులు ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో మహిళలు బతుకమ్మ ఆటపాటలతో నృత్యాలు చేశారు. తీరక పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఉంచి బతుకమ్మ పాటలతో ఆటలాడారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేసి సువ్వులతో నైవేద్యం సమర్పించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో గాంధీ జయంతి వేడుకలు

**సూర్య, ముస్తాబాద్**



కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యములో జాతి పిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతి పిత మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకు వెళ్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో జడ్పీటీసీ గుండం నర్సయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి నర్సింహులు,వెల్ముల రాంరెడ్డి,కోడము రాజిరెడ్డి,ఆరుట్ల మహేష్ రెడ్డి,ఉచిడి బాల్రెడ్డి,కొండల్ రెడ్డి,రంజాన్ నరేష్, మిడిదొడ్డి బాను, శీల ప్రశాంత్,తాళ్ల విజయ్,శివకేశవ ఆలయ కమిటీ చైర్మన్,ఎల్లని దేవయ్య, శ్రీకాంత్,కొండయ్య,నవీన్, వంశీ, మహేష్, నవీన్,పయన్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బేస్బాల్ క్రీడలకు ఎంపికైన మండల వాసి

**సూర్య-కథలాపూర్**



జాతీయ స్థాయి అండర్ -18 బేస్బాల్ క్రీడలకు మండల కేంద్రానికి చెందిన పులికాంత చరిత్తార్థ్ ఎంపిక య్యారు. పదవ తరగతి చదువుతున్న మా అబ్బాయి అండర్ -18 జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించి, ఆడడం గర్వంగా ఉందని తండ్రి గ్రామ అర్చకులు పులికాంత ప్రమోద్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.అంతకుముందు చరితార్థ్ అత్యుత్తమైన బ్లాక్ బెల్ట్ ను సాధించారని తెలిపారు.ఈ నెల 2 నుండి ఆరో తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని, మునుముందు జరిగే పోటీల్లో పాల్గొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ సందర్భంగా చరితార్థ్ ను, ప్రమోద్ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఎస్సై రామ్మోహన్**

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గ్రామ శివారులో అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించి,అక్కడి నుండి లారీల ద్వారా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్ తో పాటు ఇసుక లారీని ఎస్సై రామ్మోహన్ క్షేత్రస్థాయిలో పట్టుకున్నారు.తంగళ్లపల్లి మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలించి బద్దెనపల్లి గ్రామ శివారులో డంపు చేసి ఇతర ప్రాంతాలకు లారీల ద్వారా తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.సమాచారం మేరకు ఒక ఇసుక ట్రాక్టర్తో పాటు,లారీని పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

# జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ఏరియా జనరల్ మేనేజర్ ఎల్. వి. సూర్యనారాయణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో సెప్టెంబర్ 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు, అక్టోబర్ 02 వ తేదీ నుంచి అక్టోబర్ 31వ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 లో రెండో దశ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జీఎం ఆఫీస్ ముందు ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి అధికారులతో కలిసి పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో భారతదేశంలోని పౌరులందరికీ పరిశుభ్రతను సహజమైన అలవాటుగా మరియు ఒక ప్రధాన సామాజిక విలువగా మార్చడం ఈ



ప్రచార యొక్క లక్ష్యం అని ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు. స్వచ్ఛత స్ఫూర్తిని పెంపొందించేందుకు విద్యార్థులు వ్యాసరచన పోటీలు, పాఠశాలలు మరియు ఇతర సంస్థలు స్వచ్ఛత డ్రైవ్‌లను నిర్వహించడం, చెట్ల పెంపకం, పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించేందుకు మరియు గృహోపకరణాలలో ఇంధన పొదుపు, సౌరశక్తి శక్తి సామర్థ్య ఇంధనాలను ఉపయోగించడం గురించి అవగాహన కల్పించి ఇందులో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందని వారు అన్నారు. అలాగే ఆర్జీ-2 ఏరియాలో గత నెలలో గుర్తించిన ఏరియాల పరిసరాలను శుభ్రపరచడం, సుందరీకరణ, కార్యాలయాలు, గనులలో ఫైల్స్ భద్రపరచడం చేపట్టడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వకీల్ పల్లి ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, నోడల్ అధికారి & అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం సంతోష్ కుమార్, డిజిఎం, పర్సనల్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, సివిల్ డిజిఎం ధనుంజయ, వర్క్ షాప్ డీజీఎం ఎర్రన్న, స్టోర్స్ డీజీఎం సుజన్ మెహ్రా, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, వకీల్ పల్లి గ్రూప్ ఇంజనీర్ చంద్ర శేఖర్, ఐటీ మేనేజర్ నారాయణ, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, సివిల్ జెఇ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీకి వీధి దీపాల వితరణ

**సూర్య సైదాపూర్**



సైదాపూర్ మండలంలోని ఆకునూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు బుధవారం గ్రామపంచాయితీకి 75 వీధి దీపాలను అందజేశారు. 2024లో జరిగిన సాధారణ ఎన్నికలలో భాగంగా ఆకునూరు గ్రామంలోని బూత్ నెంబర్ 188 లో పోలైన 80% ఓట్లలో 50% పైగా ఓట్లు బిజెపికి రావడంతో ఎన్నికల ముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించిన విధంగా బూత్ కార్యకర్తలకు బహుమతిగా 10000/- రూపాయల ప్రోత్సాహకాన్ని అందించారు. అయితే ఆ ప్రోత్సాహకాన్ని గ్రామంలోని బిజెపి కార్యకర్తలు గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేయాలన్న సదుద్దేశంతో గ్రామపంచాయతీకి వీధి దీపాల కోసం 15 వాట్స్ విద్యుత్ బల్బులను గ్రామపంచాయతి ఇంచార్జి కార్యదర్శి కొండల్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలను పలువురు గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి, బిజెపి హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, బూత్ అధ్యక్షులు లక్ష్మణ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఈదులకంటి శశిధర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు బొజ్జ ఉప్పలయ్య, కొల్ల మధు, సీనియర్ కార్యకర్తలు గుర్రాల అశోక్ రెడ్డి, కొల్ల మోహన్ రెడ్డి, కాయిత సహదేవరెడ్డి, నాగిరెడ్డి రాజిరెడ్డి, కొల్ల లింగారెడ్డి, కొల్ల సందీప్ రెడ్డి, ఆవుల శ్రీనివాస్, గంగం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళి

**సూర్య కరీంనగర్ టౌన్**



జాతిపిత మహాత్మా గాంధీ 155వ జన్మదిన పురస్కరించుకొని స్థానిక గాంధీ రోడ్‌లో ఉన్నటువంటి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో పూలమాలలు, దండలు సమర్పించి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైశ్య సేవా కేంద్ర అధ్యక్షులు చిదుర సురేష్,ప్రధాన కార్యదర్శి పెద్ది విద్యాసాగర్, కోశాధికారి ముస్త్యాల రమేష్,డైరెక్టర్లు ఎలగందుల మునిందర్ రామిడి శ్రీధర్, బొల్లం శ్రీనివాస్, కొమురవెల్లి వెంకటేశం,నలుమాచు చంద్రశేఖర్, కైలాస నవీన్ రావికంటి కృష్ణ కిషోర్,మాదూరి మల్లేశం,పల్లెర్ల వేణు మాధవ్ ఎల్గూరి రవి, పాల్గొని జాతిపిత చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.

## అంబాల్ పూర్ లో ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలం అంబాల్ పూర్ గ్రామ ఎస్సీ కాలనీలో క్షేత్రస్థాయిలో బొడ్డెమ్మ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు ఏటా నిర్వహించే విధంగా మహిళలు ఇండ్లలో రకరకాల పూలతో బొడ్డెమ్మను తయారు చేసి బొడ్డెమ్మను అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు పూజించారు అనంతరం 2వ, 3వ వార్డు మహిళలు, బొడ్డెమ్మను నెత్తిమీద పెట్టుకొని బయలుదేరి అంబేద్కర్ భవనం ముందు రాత్రి ఆటలు ఆడుతూ డీజే పాటలతో నృత్యాలు చేస్తూ మరోసారి పూజల ఘనంగా నిర్వహించారు అనంతరం బొడ్డెమ్మను ఊరు పక్కనే ఉన్న చెరువులో బొడ్డెమ్మను నిమజ్జనం చేశారు.

## బతుకమ్మ వేడుకల్లో ప్రభుత్వ విప్ సతీమణి ఆది వనజ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని సాయి నగర్‌లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నివాసం వద్ద ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ సతీమణి, మాజీ జడ్పీటీసీ ఆది వనజ పాల్గొని స్థానిక మహిళలతో కలసి బతుకమ్మ ఆడిపాడారు.

## బతుకమ్మ వేడుకలకు ముస్లిం నేత చేయూత

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోనిసుభాష్ నగర్‌లో బతుకమ్మ పండుగ వేడుకలకు ముస్లిం మైనారిటీ కమిటీ పట్టణ ప్రధాన కార్యదర్శి, యువ కాంగ్రెస్ నాయకుడు షాహిద్ పాషా సహకారం అందించారు. ఈ సందర్భంగా తన ఇంటి ముందు ఉన్న స్థలం చదును చేయించి ఏడు రోజులు ఆడపడుచులు ఆడుకోవడానికి స్పీకర్ బాక్సులు పెట్టించారు. ఈ సందర్భంగా ఆడపడుచులు షాహిద్ పాషాను శాలువాతో సన్మానించారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగకు ప్రాధాన్యత ఇవ్వడంపై షాహిద్ పాషాను పలువురు అభినందించారు.

## చందుర్తిలో మొదలైన బతుకమ్మ వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం చిన్న బతుకమ్మ వేడుకలను మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను వీధుల కూడలిలలో పెట్టి బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాల మధ్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం నుండి మొదలైన బతుకమ్మ వేడుకలు వారం రోజుల పాటు మహిళలు గౌరమ్మను వేడుకుంటూ దుర్గాష్టమి రోజున పెద్ద బతుకమ్మ వేడుకలతో బతుకమ్మ ఉత్సవాలు వస్తాయి. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాన్ని బతుకమ్మ రూపంలో మహిళలు సమాజానికి తెలియపరుస్తారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ చూపిన బాటలో నడవాలి

**- ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**

**సూర్యకోనరావుపేట**



జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు సిద్ధంశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధ వారం మండలంలోని ధర్మారం గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సెక్రటరీ శ్రీకాంత్, గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

**- కలెక్టర్ బి సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రభుత్వం ద్వారా చేపట్టనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే గురించి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయబడిన మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలోని టీమ్ మెంబర్స్‌తో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ప్రభుత్వం ద్వారా చేపట్టబోయే సర్వే లో ప్రజలకు ఎలాంటి వారు తెలిపిన సమాచారాలను వారికి ఇచ్చిన సమాచారము ఇవ్వవలసిందిగా తెలిపారు. మరియు ప్రజలు ఇట్టి విషయంలో ఎలాంటి అపోహాలు ఉండకూడదు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు పి.రాంబాబు, గౌతమ్ రెడ్డి, జగిత్యాల కోరుట్ల,మెట్‌పల్లి ఆర్డీవోలు, మధు సుధన్, శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి,రఘువరన్, మండల మ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, జిల్లా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతు బిడ్డకు ఎంబీబీఎస్ సీట్

**- నీట్ లో 585 మార్కులు**
**- సింగరేణి మెడికల్ కళాశాలలో అడ్మిషన్**
**- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన కదిరే విష్ణువర్ధన్‌రెడ్డి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. గ్రామానికి చెందిన కదిరే పద్మ-దుర్గారెడ్డిల పెద్దకుమారుడు ఇటీవల విడుదల చేసిన నీట్ ఫలితాల్లో ఎంబీబీఎస్‌కు అర్హత సాధించాడు. 585 మార్కులు సాధించి, రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో సీట్ పొందారు. విష్ణువర్ధన్ రెడ్డి సుద్దాలలోని ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి వరకు చదవి, 6వ తరగతి నుంచి 12వతరగతి వరకు చొప్పదండి నవోదయ విద్యాలయంలో విద్యను అభ్యసించాడు. రైతు కుటుంబంకు చెందిన విష్ణువర్ధన్ రెడ్డి మొదటి నుంచి చదువులో ప్రథమస్థాయిలో ఉండేవాడనీ, తల్లిదండ్రులు ఇప్పటికి వ్యవసాయం చేసుకుంటూ పిల్లలన్ని చదవిస్తున్నారు. ఎంబీబీఎస్ సీట్ సాధించిన విష్ణువర్ధన్ రెడ్డిని రెడ్డిసంఘం అధ్యక్షుడు నాయిని ప్రభాకర్‌రెడ్డితో పాటు గ్రామస్తులు అభినందించారు.

## పిత్రు అమావాస్య పెద్దలకు బియ్యం సమర్పించుట

**సూర్య సిరిసిల్ల టౌన్**



అశ్వయుజ పాడ్యమికి ముందు వచ్చే పిత్రు అమావాస్యను పురస్కరించుకొని పూర్వీకులను తలుచుకుంటూ బ్రాహ్మణులకు బియ్యం సమర్పించారు. మహాలయ అమావాస్యను పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణ ప్రజలు పిండ తర్పణం చేశారు. తమ తల్లిదండ్రుల పూర్వికుల జన్మత సార్థకం చేసుకునే విధంగా పెద్దలకు బియ్యం సమర్పించారు. సిరిసిల్ల పట్టణంలోని పెద్ద బజారులో జంగమయ్యవార్లకు బుధవారం రోజున పూర్వీకులకు బియ్యం సమర్పించారు. మహాలయ అమావాస్య రోజు పూర్వీకులకు బియ్యం సమర్పిస్తే వారి ఆత్మకు సంపూర్ణ శాంతి చేకూరుతుందని నానుడి. బియ్యం సమర్పించేందుకు పట్టణ ప్రజలు బారులు తీరారు. దీంతో భారీ క్యూలైన్ ఏర్పడింది. జంగమయ్య వాళ్లకు బియ్యం పప్పు,ఉప్పు,కూరగాయలు సమర్పించిన అనంతరం వివిధ రూపాలలో దానాలు చేశారు.

## లక్కీడ్రా పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వారిపై కేసు నమోదు

**సూర్య వేములవాడ**




సోషల్ మీడియాలో "100 కొట్టు మేకను పట్టు" అనే క్యాప్షన్ తో అమాయక ప్రజలను మోసం చేస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు అయినట్లు ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దసరా పండుగ సందర్భంగా సోషల్ మీడియాలో "100 కొట్టు మేకను పట్టు" అనే క్యాప్షన్ తో అమాయక ప్రజల వద్ద నుండి డబ్బులను వసూలు చేస్తూ మేక, రైస్ కుక్కర్, కోళ్లు, పట్టుచీర, 10 గ్రాముల వెండి నాణం అను బహుమతులు ఇస్తామని మోసం చేస్తున్న శ్రీకాంత్, ప్రశాంత్, మహేందర్, వెంకటేష్, స్వామి అను వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఎవరు చీటీలు, ప్రైజ్ మనీల పేరుతో మోసపోవద్దని కోరారు. ఇలాంటివి ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ తెలిపారు.

# జిల్లా సబ్ జైల్‌లో ఖైదీల సంక్షేమ ధీనోత్సవం

**సూర్య జగిత్యాల**

అక్టోబర్ 2 గాంధీ జయంతి ని పురస్కరించుకొని జగిత్యాల స్పెషల్ సబ్ జైల్ లో బుధవారం ఖైధీల సంక్షేమ ధీనోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అధనపు జిల్లా జడ్జ్ నారాయణ, సీనియర్ సివిల్ జడ్జ్, సెక్రెటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కె. ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైలు పర్యవేక్షణాధికారి మొగిలేష్ మాట్లాడుతూ గాంధీజీ బాటలో అంధరు నడుచుకొని, గాంధీజీ కళలు కన్న స్వరాజ్య స్థాపనకు, ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు.



జైళ్ళలో ఖైధీల సంక్షేమం గురించి చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. సీనియర్ సివిల్ జడ్జ్ ప్రసాద్ మాట్లాడుతూ ఖైధీలు గాంధీ మార్గం లో నడిచి సమాజం లో సత్ప్రవర్తన తో నడుచుకోవాలన్నారు. అధనపు జిల్లా జడ్జ్ నారాయణ మాట్లాడుతూ శాంతి, అహింసా అనే గాంధీ ఆయుధాలు అధర్శముగా తీసుకొని ప్రతి ఒక్కరు నేర రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. అలాగే అంధరు ఖైధీలు జైళ్లశాఖ చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సమాజంలో భాధ్యతయుతమైన పౌరులు గా జీవించాలని అన్నారు. అనంతరం ఖైధీలకు పండ్లు మిటాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. సంతోష్ , బార్ అసోసియెషన్ అద్యక్షుడు లక్ష్మారెడ్డి, లీగల్ ఎయిడ్ న్యాయవాధులు చంద్రమోహన్, విజయ్ కృష్ణ, సతీష్ జైలు సిబ్బంధి పాల్గొన్నారు.

## పూడూరులో గ్రామ సభ నిర్వహించండి

### ఎంపిడివో కు ఫిర్యాధు చేసిన గ్రామ ప్రజలు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించక చాలా రోజులు అవుతుంది అని వెంటనే గ్రామ పంచాయతి ఆద్వర్యంలో గ్రామ సభ నిర్వహించాలని బుదవారం గ్రామ పంచాయతి కార్యాలయానికి వచ్చిన ఎంపిడివో స్వరూప కు గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామం లో అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయి అని చెప్పారు. గత కొంత కాలంగా పూడూరు గ్రామ పంచాయతీ లో జరుగుతున్న అవకతవకలు,అక్రమ ఇంటి పర్మిషన్లు, గ్రామ పంచాయతి కి చెందిన లే అవుట్ భూమి నీ అక్రమంగా ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముడం జరిగింది.ఇసుక మాఫియా, గత కొన్ని నెలలుగా గ్రామ పంచాయతి సిబ్బంది పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించక పోవడం, ఇలాంటి సమస్యలు గ్రామం లో చాలా పెండింగ్ లో ఉన్నాయి అని గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామ పంచాయతి కార్యదర్శి లు పదే పదే బదిలీలు కావడం వల్లా ఎవరిని అడగాలో అని అర్ధం కావడం లేదు అని స్థానిక గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎంపిడివో స్పందించి గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద గ్రామ సభ నిర్వహించాలని ఎంపిడివో స్వరూప ను గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వెల్ముల రాం రెడ్డి, మాజీ ఎంపిపి రామస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ కడారి మల్లేశం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు గ్రామపంచాయతీ కార్యాలయం లో బాపూజీ మహాత్మా గాంధీ జయంతి వేడుకలు గ్రామ ప్రజలందరి సమక్షంలో ఘనంగ నిర్వహించారు.స్వచ్చత ఈసేవలో భాగంగా పరిశుధ్యం గురించి తడి పొడి చెత్త నిర్వహణ, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు ఉపాధి హామీకి సంబంధించి ప్లానింగ్ ప్రాసెస్ ప్రారంభం కాబోతున్నందున గ్రామంలో వచ్చే సంవత్సరానికి కావలసిన పనుల్ని ఎంపిక చేయవలసిందిగా వచ్చే సంవత్సరానికి కొత్త నర్సరీ ఏర్పాటు చేయాలని స్వచ్చత ఈ సేవలో భాగంగా 15 రోజుల పాటు పారిశుద్ధ నిర్వహించిన ఎంపీడబ్ల్యూఏస్ కి గ్రామపంచాయతీ ఆద్వర్యంలో ప్రజలందరి సమక్షంలో సన్మానం చేశారు.ఈ కార్యక్రమ%శీ% లో ఎంపిడివో స్వరూప,కార్యదర్శి రాం కిషన్ రావు,అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, వివోలు, ఉపాధి హామీ, టిఏ, గ్రామ ప్రజలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపల్లి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ

**సూర్య గొల్లపల్లి**



లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపల్లి ఆధ్వర్యంలో లయన్ సజ్జనపు శ్రీనివాస్ సహకారముతో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ ను బుధవారం పంపిణీ చేశారు. గొల్లపల్లి పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘంలో గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన మారుపాక అఖిలకు కుట్టు మిషన్ ను అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ ద్వారా రోజు వారి పనితో వారి జీవన ఉపాధిని సంపాదించుకోవచ్చని అన్నారు. స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ ను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ ప్రతినిధులు, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నరహరి , కోశాధికారి సత్యనారాయణ , సెకండ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటరమణ ,విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య ఎండపల్లి**



మహాత్మ గాంధీ 155వ జయంతి , భారత దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 120 వ జయంతి వేడుకలను ఎండపల్లి మండల కేంద్రం లోని వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూగాంధీజీ సత్యం అహింస అనే రెండు ఆయుధాలతో స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్యం ముఖ్యపాత్ర పోషించారు. అని అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ సంయుక్త కార్యదర్శి రేణికుంట సుధీర్,ప్రచార కార్యదర్శి రాజేందర్కార్యవర్గ సభ్యులు కిరణ్ జవాన్ శ్రీనివాస్ చందు,రవి,స్వామి,తిరుపతి,కుమార్,ప్రవీణ్,వర్ధవెల్లి సతీష్,తోడేటి మల్లేష్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### సూరారంలో గాంధీ జయంతి వేడుకలు

ఎండపల్లి మండలంలోని సూరారం గ్రామంలో బుధవారం మహాత్మ గాంధీ 155వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి జ్యోతి, మాజీ సర్పంచ్ బండారి లచ్చయ్య, టి ఏ వై ఎస్ ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు దూడ భూమయ్య, అంగన్వాడి టీచర్, జి సారక్క, సి ఎ శ్యామల, ఫీల్డ్ అసిస్టెంట్ ఏ సరిత, గంధం సుందరయ్య, బంటు శ్రీనివాస్, బి మణిదీప్, ఆశ వర్కర్, రాజ్యలక్ష్మి, వనిత, జిపి సిబ్బంది, ఏ రమేష్, జె మహేందర్, డి సుజాత, కే సుజాత, కే శిరీష, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ లో గాంధీ జయంతి వేడుకలు

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ ఆద్వర్యంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాతి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టరులు అత్తెన శివయ్య, జేరిపోతుల కొమురయ్య, వూటూరి అనుష-సతీష్ గౌడ్, వుట్కూరి సురేందర్ రెడ్డి, కొక్కులా జలంధర్, చాడ సత్తయ్య, కట్ట లక్ష్మన్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నేరేళ్ల మహేష్, మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, తడగొండ విజయ్ కుమార్, చెవులమద్ది గంగాధర్, చిర్ర దిలీప్, ఓర్స్ విజయ్ కుమార్, గడప రవి, శ్రీనివాస్, కచ్చు మల్లయ్య, రామన్న, ఆవుల ప్రవీణ్ యాదవ్, తాంద్ర పవన్, కొండ మారుతి, తుళ్ల అజయ్ కుమార్ మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బషీర్ పల్లెను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

### - ఎమ్మెల్యేకు గ్రామస్తులు వినతి

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని చింత లూరు గ్రామ అనుబంధ గ్రామమైన బషీర్ పల్లె ని నూతన గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలనీ కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని కలిసి గ్రామస్తులు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామస్తుల కోరికను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్, నాయకులు బాపూరావు నాయక్,రమేష్ నాయక్, బిల్ రాం,సక్రియ నాయక్, తిరుపతి,రమేష్, రాజశేఖర్,గంగాధర్,రెడ్డి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**సూర్య,రాయికల్**



మహాత్మా గాంధీ జయంతిని పురస్కరిం చుకొని,రాయికల్ పురపా లక సంఘం ఆధ్వర్యంలో, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞను చేశారు.చీపిరి చేతబట్టి రోడ్డును శుభ్రం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిర్వహించామని,స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గండ్ర రమాదేవి మాట్లాడుతూ రాయికల్ పట్టణ స్వచ్ఛత కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా,ప్రతిరోజు స్వచ్ఛతకు పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మ్యాకల కాంతారావు,మున్సిపల్ మేనేజర్ వెంకటి, మున్సిపల్ సిబ్బంది నరేష్,గంగారెడ్డి, ప్రత్యూష, సుష్మ,మెప్మా,సుదర్శన్,ప్రసాద్,శ్రీకాంత్, వినయ్,ఆర్పీలు జయసుధ,అనూష, రవళి, రిజ్వాన,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని పోరుమల్ల గ్రామంలో బుధవారం రోజు మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ అహింస,శాంతి,సహాయ నిరాకరణ ఉద్యమాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహాత్ముడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, బీ సీ సెల్ ప్రెసిడెంట్ మాదం వినోద్,మండల కార్యదర్శి పుప్పాల శ్రీధర్,మజీద్,అనిరెడ్డి తిరుపతి,పెద్దిరెడ్డి ప్రణయ్,చిట్యాల శ్రీను,సంబేటి రాజు,మాసం లింగారెడ్డి,సంబీటి సూర్యం,భూమారెడ్డి,కుంట నారాయణ,యేలేటి రాజు,శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో బుదవారం గాంధీ155వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఆయన చూపిన ఆహింస, సత్యమే వజయతే బాటలో నడవాలని అన్నారు. అంతకుముందు అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాలలో మహాత్మ గాంధీ చిత్ర పటం కు పూల మాలలతో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, రాష్ట్ర ఫిశర్మన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి పులి హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి, గోపిడి ధనుంజయరెడ్డి, వెలిచాల సత్యనారాయణ, పూండ్ర నారాయణరెడ్డి, అనంతరెడ్డి, వర్దినేని లింగరావు, తలారి మోహన్,కూన శ్రీనివాస్, చిన్నారెడ్డి, తిరుపతిరెడ్డి, వేముల కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**సూర్య వెల్గటూర్**



జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి గౌడ్, మండల యూత్ అధ్యక్షులు పుదరి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి గుండాటి సందీప్ రెడ్డి,అసెంబ్లీ అధికార ప్రతినిధి విజయ్, మండల బిసిసెల్ అధ్యక్షులు బందెల ఉదయ్, ప్రధానకార్యదర్శి సోమిశెట్టి రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి గుమ్ముల వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పోలోజీ శ్రీనివాస్, సప్ప లింగయ్య, జూపాక ప్రవీణ్, గ్రామాశాఖ అధ్యక్షులు దంపేట సత్యం, బోరకుంట రాజయ్య, కుశ లక్ష్మణ్, భైరం రెడ్డి, గుర్రాల శ్రవణ్, తిరుపతి, గెల్లు శ్రీనివాస్, శశి, హరీష్, మల్లేష్, తురుమలేష్, అజయ్, నర్సయ్య, జనార్దన్, నరేష్, రాకేష్, జితేందర్, వెంకటస్వామి, సురేష్, వినేంకా శ్రీనివాస్, అప్సర్, మల్లేష్ పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే నవదుర్గ దేవి

## - నేటి నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తుల కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిలా విరాజిల్లుతోంది. గురువారం శోభాయాత్ర తో మొదలై, సాయంత్రం తహసీల్ చౌరస్తా, టవర్ సర్కిల్, కొత్త బస్టాండ్, గోవింద పల్లి మీదుగా దేవాలయంలోకి అమ్మవారు ప్రవేశిస్తుంది. గత 28 సంవత్సరాల నుండి ఆలయంలో మట్టితో తయారు చేసిన అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి అమ్మవారి మహా కలశ స్థాపన, దీక్షలు కార్యక్రమాలతో ఈనెల 3 గురువారం నుండి 12 శనివారం విజయ



దశమి వరకు ఆలయంలో తొమ్మిది రోజుల పాటు వేడుకలను వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో నిర్వహించేందుకు అన్ని సిద్ధం చేశారు. అలాగే ఆలయంలో లలిత సహస్ర నామ స్తోత్రం పారాయణం , పాటు నిత్యం భక్తులు ఈ ఆలయానికి వస్తూ పూజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లిస్తుండటంతో ఆలయం నిత్యం కిటకిటలాడుతూ ఉంటుంది. తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలను దేవాలయంలో బ్రహ్మశ్రీ తిగుళ్ల విష్ణు శర్మ, శ్రీ మాన్ నంబి వేణుగోపాలాచార్య కౌశిక, మృత్యుంజయం, సాంబయ్య శర్మ, ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈసందర్భంగా అమ్మవారి ఆలయంలో అన్ని సౌకర్యాలు భక్తులకు నవదుర్గ సేవా సమితి కార్యవర్గ సభ్యులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

---

# పండగకు ఊర్లకు వెళ్ళేవారు జాగ్రత్తలు పాటించాలి

## - సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి

**సూర్య మెట్‌పల్లి:-**

దసరా పండగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లేవారికి మెట్‌పల్లి పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. పండగ వేళ ఊరెళ్తే తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ మేరకు మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇంట్లో ఎవరూ లేకుండా వెళ్లిపోతే సొమ్మును జాగ్రత్త చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాధారణ రోజుల కంటే ఇలాంటి సందర్భాల్లో అధికంగా దొంగతనాలు జరుగుతాయని తెలిపారు. దొంగలు నిఘా పెట్టి నగదు, బంగారు నగలు ఎత్తుకెళ్తారని హెచ్చరించారు. ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్లాల్సి వస్తే తగిన ఏర్పాట్లు చేసుకున్న తర్వాతే వెళ్లాలని చెప్పారు. లేదంటే తిరిగి వచ్చే లోపు దోపిడీకి గురయ్యే అవకాశం ఉందని, విలువైన వస్తువులు ఉంటాయో లేదో గ్యారెంటీ ఉండదని చెప్పారు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేసారు. దసరా పండగ సెలవులకు ఊరు వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలని. లేదంటే ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని, ఇంటికి సెంట్రల్



లాక్ సిస్టం ఉన్న తాళాలు అమర్చుకోవడం ఉత్తమం అన్నారు. అవసరమైతే ఇంటి లోపల బయట సీసీ కెమెరాలు అమార్చుకొని ఎప్పటికప్పుడు సెల్ ఫోన్ లో ఇంటిని పరిశిలించుకొనే ఏర్పాట్లు చేసుకుంటే మంచిది అన్నారు. ఊరికి వెళ్తున్నప్పుడు ఇంటి ప్రక్కవారిని ఇంటిని గమనించాలని తెలపాలని అన్నారు. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలి. ద్విచక్రవాహనాలకు తాళాలు వేయడం మర్చిపోవద్దు. వీలైతే చక్రాలను ఇనుప గొలుసుతో లాక్ వేయడం మంచిదని తెలిపారు.

# నకిలీ నోట్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -మెట్పల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వర రావు

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో నకిలీ 500 నోట్లను చలామణి చేస్తున్నారని అలాంటి వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్పల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వర రావు అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్లో సీఐ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్ లతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల పట్టణం లోనితిలక్ రోడ్ లో ఉండే %ూా%-4 కిరాయికి ఉండే ఇంటి వద్ద 5 గురు నేరస్తులను పట్టుకొని వారి వద్ద నుండి 1,61,000/- రూపాయల నకిలీ 500 రూపాయల నోట్లు ,5 సెల్ ఫోన్ లు స్వాదినపరుచు కున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. గత నెల 28న సాయంత్రం 6 గంటల సమయంలో కోరుట్ల పట్టణానికి చెందినా బంగారి సాయన్న కొబ్బరి బొండాలు అమ్ముకుంటూ జీవి స్తున్నాడు. 10 రోజుల క్రితం అతడు కోరుట్లలోని వేములవాడ రోడ్డు లో %వాదీ×% బ్యాంకు ముందరగల తన యొక్క కొబ్బరి బొండాల బండి వద్ద ఉండగా ఒక గుర్తు తెలియని వ్యక్తి తన వద్దకు వచ్చి ఒక కొబ్బరి బోండా ఇవ్వమని అడగగా అతడు అతనికి కొబ్బరి బోండా కొట్టి ఇచ్చినాడు. అట్టి వ్యక్తి కొబ్బరి బోండా త్రాగిన తర్వాత అతను అతనికి ఒక 500/- రూపాయల ఫేక్ కరెన్సీ నోటు ఇవ్వగా అతడు 40/- రూపాయలు పట్టుకొని మిగతా 460/- రూపాయలు అట్టి వ్యక్తికి తిరిగి ఇచ్చినాడు. తర్వాత అతడు తన వద్ద ఉన్న డబ్బులను లెక్కించుచుండగా అందులో ఒక 500/- రూపాయల నోటు తేడాగా కనిపించడంతో అతడు కోరుట్ల పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కోరుట్ల పోలీస్ వారు కేసు నమోదు చేసి నిందితులను పట్టుకోవడానికి జగిత్యాల జిల్లా అశోక్ కుమార్ ఆదేశాను సారంతో మెట్ పల్లి ఉమామహేశ్వర్ రావు పర్యవేక్షణలో, కోరుట్ల సురేష్ బాబు ఆద్వర్యములో రెండు బృందాలుగా ఏర్పాటు చేయగా మంగళవారం పక్కా సమాచారం మేరకు కోరుట్ల పట్టణంలో తిలక్ రోడ్లో ఓ ఇంటిలో కొందరు వ్యక్తులు నకిలీ నోట్ల సరఫరా చేయుటకు సమావేశమైనారని సమాచారం రాగా కోరుట్ల సీఐ, కోరుట్ల ఎస్సై ,వారి సిబ్బందితో వెళ్లగా అక్కడ ఐదుగురు వ్యక్తులు పోలీస్ లను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే పోలీస్ సిబ్బంది వారిని పట్టుకొని ఎందుకు పారిపోతున్నారు అని ప్రశ్నించగా వారు భయాందోళనకు గురి అవుతూ వారి పేర్లు చెప్పుకుంటూ తడబాటుకు గురి అవగా వెంటనే వారిని సోదా చేయగా 500 రూపాయల నోట్ల కట్టలు కొన్ని లభించినాయి. అవి ఎక్కడివి అని ప్రశ్నించగా అవి నకిలీ నోట్లని చెప్పడంతో మేము సంబంధిత బ్యాంక్ అధికారులకు అవి నకిలీ నోట్ల లేక ఒరిజినల్ నోట్ల అని పంపించగా అవి నకిలీ నోట్లని నిర్ధారించి నట్లు డిఎస్పి తెలిపారు. తర్వాత అట్టి వ్యక్తులను విచారించగా నిందితుడు A-1 అనునతను రాజస్థాన్ నుండి 2 లక్షల రూపాయల నకిలీ 500 రూపాయల నోట్లను గుర్తుతెలియని వ్యక్తి వద్ద నుండి తీసుకొని వచ్చి నిందితుడు A-2 ద్వారా A-3, A-4 మరియు A-5 లకు నకిలీ నోట్లను ఇచ్చి చలామణి చేయమని చెప్పగా A-4 అనునతను గత పది రోజుల క్రితం కోరుట్లలో ఒక కొబ్బరి బోండాలు అమ్మే వ్యక్తికి , రొట్టెలు అమ్మే వ్యక్తి కి చెరో 500 రూపాయల నకిలీ నోట్లు ఇచ్చి చలామణి చేయగ తర్వాత ఇట్టి విషయం A-4 అనునతను తన మిగతా నలుగురు సభ్యులకు చెప్పగా వారు కోరుట్ల పట్టణం, పరిసర ప్రాంతంలో సులభంగా నకిలీ నోట్ల ను చలామణి చేయచ్చని నిర్ణయించుకొని 30న A-4 అనునతని యొక్క కోరుట్ల పట్టణంలో నివాసం ఉండే ఇంటికి మిగతా నలుగురు వచ్చినారని వారు నకిలీ నోట్లను చలామణి చేయుటకు మంగళవారంసాయంత్రం 03 గంటలకు సమావేశం అయినారని కోరుట్ల సీఐ బి సురేష్ బాబు, కోరుట్ల ఎస్సై ఎస్ శ్రీకాంత్ లకు సమాచారం రాగా వారు వారి సిబ్బందివెళ్లి వారిని పట్టుకొని వారి వద్ద నుండి 1,61,000/- రూపాయల నకిలీ 500 రూపాయల నోట్లు వారి వద్ద నుండి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనపరుచ ుకున్నారు. నిందితులను పట్టుకోవడానికి చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు కోరుట్ల ఎస్సై ఎస్. శ్రీకాంత్ లను వారి సిబ్బందిని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ అభినందించినారని తెలిపినారు. ఈ సంధర్భంగా ఇలాంటి నకిలీ నోట్ల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి నకిలీ నోట్లు చలామణి చేసే ఎవరైనా వ్యక్తులు ఉంటె తమకు సమాచరం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

---

## జువ్వాడి విగ్రహావిష్కరణ జరిగే స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**సూర్య -కోరుట్ల**



దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహావిష్కరణ పట్టణంలోని పశు వైద్య కళాశాల ప్రాంగణంలో ఈ నెల నాలుగున ఏర్పాటు చేసే క్రమంలో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు తో కలిసి అక్కడి స్థలాన్ని పరిశీలించారు. వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మా ల అంజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పుప్పాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో నర్సింలపల్లె పద్మశాలి సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఆధ్వర్యంలో పద్మశాలి సేవా యువజన సంఘం గ్రామ నూతన కార్యవర్గాన్ని బుధవారం బీర్పూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణంలో పద్మశాలి యువజన సభ్యులు అంతా కలిసి ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రామ పద్మశాలి యువజన సంఘ అధ్యక్షులుగా భీమానాతి లవణ్, గౌరవ అధ్యక్షులు గా కదారి ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా చింతల సురేష్, ఉపాధ్యక్షులుగా ఎలిగేటి సురేష్, కోశాధికారిగా అంకం కిషోర్, జాయింట్ సెక్రటరీ కదారి ప్రశాంత్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో పద్మశాలీల ఉన్నతికి కృషి చేస్తామని, పద్మశాలి సంఘాల అభ్యున్నతికి పాటుపడుతామని పద్మశాలీలంతా ఐక్యంగా ఏకతాటిపై ఉండేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘ గౌరవ అధ్యక్షులు మెరుగు రాజేశం, గ్రామ పద్మశాలి అధ్యక్షులు నరిమెట్ల సతీష్, మండల ప్రధాన కార్యదర్శి బొగ సత్తన్న గ్రామంలోని పద్మశాలి యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పాత్రికేయులను సన్మానించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజెయు) రాష్ట్ర సోషల్ అండ్ డిజిటల్ మీడియా కమిటీ సభ్యుడిగా నియామకమైన జగిత్యాల పాత్రికేయులు టివి సూర్యం, జర్నలిస్టుల పై దాడుల వ్యతిరేక కమిటీ సభ్యుడిగా నియామకం అయిన ముజాహిద్ ఆదిల్ ను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బుధవారం తన నివాసంలో శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ప్రదీప్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, పాత్రికేయులు రాజేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సంపూర్ణ చారి, వేణుగోపాల్, అంజయ్య, జహీర్, హరికృష్ణ, సులేమాన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో శ్రీమన్ నంబి నృసింహచార్యులు కౌశిక జగిత్యాల, శ్రీ వన దుర్గా సేవా సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ వనదుర్గ మొదటి సంవత్సర శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హస్నాబాద్ గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

**సూర్య జగిత్యాల**



అహింసా,శాంతి మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెంచి బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం జగిత్యాల పట్టణంలోని గాంధీ నగర్,మంచి నీళ్ళ బావి,పురానీ పెట్ లలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు బాలే లత శంకర్,నక్క జీవన్,మేక పద్మావతి పవన్,శివ కేసరి బాబు,జయశ్రీ, కూసరి అనిల్,కప్పల శ్రీకాంత్, కూతురు రాజేష్, బోడ్ల జగదీష్,కొలగాని ప్రేమలత సత్యం,ఆరుముళ్ళ నరసమ్మ పవన్,కో ఆప్షన్ సభ్యులు హసిబొద్దిన్, శ్రీనివాస్,వైశ్య సంఘం అధ్యక్షులు ఊటురి నవీన్,పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత కార్యక్రమం నిరంతర ప్రక్రియ

## - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

స్వచ్ఛత కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 9వ వార్డు లో జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యం లో బుధవారం సావిత్రి భాయి పూలే పార్కు లో స్వచ్ఛ తా హీ సేవా 2024 కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తం గా స్వచ్ఛ తా హీ సేవా కార్యక్రమం నిర్వహిస్తూ న్నాయన్నారు. వరద ప్రమాద ప్రాంతాలకు జగిత్యాల జిల్లా కి 3 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తామని




ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. అధికారులు పారదర్శకంగా పట్టణానికి వచ్చిన 50 లక్షల నిధులు కేటాయించాలని కోరుతున్నా అన్నారు. బతుకమ్మ సంబరాలు కూడా ప్రారంభం అవుతున్నాయి అని, జగిత్యాల పురపాలక సంఘం అన్ని వార్డులలో పారిశుధ్యం, స్వచ్ఛత, రోడ్ల మరమ్మత్తులు చేయాలని అన్నారు.. జగిత్యాల పట్టణం పరిశుభ్రం గా ఉండాలంటే ప్రజల సహాకారం తప్పనిసరి అన్నారు.. ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి, పచ్చ ధనాన్ని పెంచాలనీ అన్నారు.. పార్కుల సంరక్షణ అధికారులతో పాటు, స్థానిక ప్రజలది కూడా అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చుడాల్సిన భాధ్యత అందరి పైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కమీషనర్ సమ్మయ్య, వైస్ ఛైర్మెన్ గొలి శ్రీనివాస్, కౌన్సిలర్ వొద్ది శ్రీలత రామ్మోహన్ రావు, కౌన్సిలర్ కూసరి అనిల్ నాయకులు ఆరుముళ్ళ పవన్, పెండెం రాములు, హనుమంతరావు, ప్రభాకర్ రెడ్డి, బింగి రాజేశం, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లియాఫీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని భారతీయ జీవిత బీమా సంస్థ బ్రాంచ్ కార్యాలయంలో ఎల్ఐసి ఏజెంట్ల సంఘం(లియాఫీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏజెంట్ల సంఘం అధ్యక్షులు వెంకటస్వామి తో పాటు కార్యదర్శి గుండా నాగరాజు, ట్రెజరర్ కట్ట నరసయ్య, పలువురు వక్తలు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమంతో పాటు పాలసీదారుల ప్రయోజనాల కోసం ఎల్ఐసి ఏజెంట్ల సంఘం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని అన్నారు. 1964లో ఆవిర్భవించిన ఎల్ఐసి ఏజెంట్ల సంఘం సభ్యుల సమిష్టి కృషి వల్ల ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఒక్కటిగా నిలిచి ఏజెంట్ల సంక్షేమ కార్యక్రమాల అమలకు కృషి చేస్తుందని అన్నారు. ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేస్తూ ప్రస్తుతం అనుభవిస్తున్న ఎన్నో ప్రయోజనాలు సాధించుకున్నామని తెలిపారు. రాజీలేని పోరాటాలు చేస్తూ ఏజెంట్ సమస్యలతో పాటు పాలసీదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేసిందని తెలిపారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉండి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎల్ఐసి సంస్థ చరిత్రలో నిలిచిపోతుందని పలువురు వక్తలు కొనియాడారు. అంతకుముందు ప్రెసిడెంట్ వెంకటస్వామి, ఎల్ఐసి ఏజెంట్ల సంఘం జెండాను ఎగరవేసి ఏజెంట్లు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏజెంట్లతో పాటు బ్రాంచ్ మేనేజర్ బలరామ కృష్ణ, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ రావు, పాల్గొన్నారు.

## ఉత్తమ పారిశుధ్య కార్మికులకు సన్మానం

**సూర్య కోరుట్ల టౌన్**



మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం కోరుట్ల పట్టణంలో పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కనూరి కిరణ్ కుమార్, బొల్లె నరేష్, చిట్యాల బుచ్చమ్మ, రాగుల భాగ్య, వావిలాల కనకతార లను ఉత్తమ పనితీరు కనబరిచినందుకు వారికి శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిట్యాల శ్రీనివాస్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శివకుమార్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెత్తర అమావాస్యకి పెద్దోళ్ల బియ్యం కష్టాలు

### - అధిక ధరలకు మద్యం మాంసం విక్రయాలు

**సూర్య ఎండపల్లి**

ఓ వైపు పెత్తరమావాస్య మరో వైపు గాంధీ జయంతి బుధ వారం పెత్తర అమావాస్య చివరి రోజు కావడం తో పెద్దోళ్ళ కు బియ్యం ఇవ్వడం ఇదే చివరి రోజు కావడం మద్యం మాంసం దుకాణాలు బంద్ ఉండటంతో ప్రజలు అయోమయంలో పడ్డారు. ప్రభుత్వం సెలవు దినం కావడం గాంధీ జయంతి రోజు మద్యం మాంసం దుకాణాలు బంద్ ఉండటంతో చికెన్ కోసం ప్రజలు ఆపసోపాలు పడాల్సి వచ్చింది. ఏది ఏమైనా బహిరంగ మార్కెట్ లో కాకుండా చాటు మాటుగా చికెన్ విక్రయాలు, బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ ఆధ్వర్యములో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు నిర్వహించారు. కరీంనగర్లోని స్థానిక గాంధీ చౌరస్తా వద్దగల గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యములో భారీగా 250 మందికి అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్య క్షుడు కన్న కృష్ణ, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగు జాడల్లో మనందరం నడవాలని తెలిపారు. దేశ అభ్యున్నతి కోసం మార్గం చూపిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమములో జిల్లా ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి పడకంటి శ్రీనివాస్, పట్టణ ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్, పట్టణ ఆర్య వైశ్య సంఘం కోశాధికారి సూద్దాల వెంకటేష్, కొంజర్ల శ్రీకాంత్, వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు చిదుర సురేష్, పెద్ది విద్యాసాగర్, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు తణుకు సాయికృష్ణ, కన్న సాయి, రాహుల్, పట్టణ మహిళా అధ్యక్షురాలు రావికంటి భాగ్యలక్ష్మి, పబ్బ జ్యోతి, జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మెహర్, ఎలగందుల మునిందర్, అలిమేళ్ల మల్లికార్జున్, శివనాతుని శ్రీనివాస్, తోడుపునూరి రాకేష్ కుమార్, మంచాల సుధాకర్, తోడుపునూరి హరి, నవీన్, తోడుపునూరి దేవిశెట్టి నవీన్ తిరుపతి, పాత నాగభూషణం దేవిశెట్టి నవీన్, పైడ రవి, జిల్లా జగదీష్, ప్రదీప్, అభ్యుదయ సంఘాల అధ్యక్షులు దొంతుల మనోహర్, పైడ శ్రీనివాస్, కొల్లూరి హరిప్రసాద్, పెద్ది శ్రీనివాస్, యాంసాని అశోక్ ,రాధా కృష్ణ వివిధ ఆర్య వైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

### - మహాత్మా గాంధీ 155 జయంతి వేడుకలు

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండల కేంద్రంలో మహాత్మ గాంధీ155 జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పలు సమస్యల లో భాగంగా గ్రామసభ నిర్వహించారు రైతులు పంట పొలాలకు చిన్న కాలువల ద్వారా నీటి సమస్య ఉందని కాలువల శుద్ధి చేయడం కోసం పలువురు రైతులు విన్నవించారు. చెరువుల పూడిక తీత పనులు చేస్తే నీటి నిల్వ ఉంటుందని మత్స్య కార్మికులకు ఉపాధిగా ఉంటుందని పలువురు విన్నవించారు. అలాగే వీధి దీపాలు అమర్చడం చిన్నచిన్న వీధులలో వర్షం ప్రభావం వలన నీటి నిల్వ ఉండడం వలన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులు తెలుపగా వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని కార్యదర్శి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో వాడ వాడలో పరిశుభ్రంగా చేస్తున్నారని పారిశుద్ధ్య కార్మికులకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ నాయకులు తుమ్మల రమణారెడ్డి, మారేపల్లి రవీందర్ రెడ్డి. మహిళా సంఘాలు, ఏఎన్ఎం సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

**సూర్య మెట్పల్లి:-**



మహాత్మా గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసం లో గాంధీ ఫోటో కు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారుఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఒక గొప్ప స్వాతంత్ర సమరయోధుడని ప్రజలు జాతి పితగా గౌరవిస్తారని, సత్యము అహింసలనే ఆయుధాలతో దేశానికి స్వరాజ్యం సంపాదించిన అగ్ర గన్యులు అని అన్నారు. సహాయ నిరాకరణ సత్యాగ్రహము లాంటి విధానాలతో తెల్లవారిని గడగడలా లించిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా, వేములవాడ దేవస్థాన మాజీ డైరెక్టర్ కూన గోవర్ధన్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ బాపూజీ, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి, నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, కల్లెడ గంగాధర్, యండి జాఫర్, తోగిటి నాగరాజు, ఇప్పపల్లి గణేష్, బైండ్ల శ్రీకాంత్, గోపిడి నరేష్, ముద్దం ప్రశాంత్, అమ్ముల పవన్, మజీద్, కుంటా వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబురాలు

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే బతుకమ్మ పండుగ సంబురాలను స్థానిక విద్యానగర్ లోని , వోవేల్స్ స్కూల్లో పాఠశాల యాజమాన్యం నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థినులు, ఉపాధ్యాయినులు రంగురంగుల బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆట, పాటలతో అలరించారు. ఈ క్రార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ జె. తిరుపతి రెడ్డి, ప్రిన్సిపల్ జె. మమత పాల్గొన్నారు.

## అంగన్వాడీ కోడి గుడ్లలో పురుగులు

**సూర్య మేడిపల్లి**



బిమండలంలోని వల్లం పల్లిగ్రామంలో అంగన్వాడి కేంద్రం ద్వారా పంపిణీ చేసే కోడి గుడ్లలో లార్వా లాంటి పురుగులు బయటపడ్డాయి. అంగన్వాడి కేంద్రం నుండి గుడ్లను ఇంటికి తెచ్చి సూడగా అట్టి గుడ్లనుడీ లార్వా లాంటి పురుగులను సూచిన పేరెంట్స్ షాక్ అయ్యారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పంపిణీ చేసే పౌష్టికాహారం ఇదేనా అని ప్రశ్నించారు. సంభందిత అధికారుల తీరుపై మండిపడ్డారు. ఎలాంటి గుడ్లను పిల్లలకు ఉడికించి పెడుతున్నారా అని అంగన్వాడి టీచర్ ను నిలదీశారు. వెంటనే పై అధికారులు స్పందించి పాత స్టాక్ ను సప్లయి చేస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాస్త్రి, గాంధీ జయంతి

**సూర్య మెట్పల్లి:-**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సాయి కృష్ణ థియేటర్ వద్ద గాంధీ విగ్రహానికి, పాత బస్టాండ్ లో శాస్త్రి శాస్త్రి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జడ్పిటిసి ఆకుల లంగారెడ్డి, అల్లూరి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పూదరి నర్సగౌడ్, షేక్ మహ్మద్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, మార్గం గంగాధర్, మట్టి సహదేవ్, పిప్పరి రాజేష్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**సూర్య మల్యాల**



మహాత్మాగాంధీ జయంతి వేడుకలు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రం బ్యాక్ చౌరస్తా సోనియాగాంధీ గుడి వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి కాంగ్రెస్ నాయకులు అగంతం వంశంధర్ నల్లపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పూల పండుగ.... పులకరించింది ఊరువాడ...

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు తిరొక్క పూలతో పోటీ పడుతూ పేర్చి అందంగా ముస్తాబు చేశారు. చిత్తు చిత్తుల బొమ్మ.. శివుడి ముద్దుల గుమ్మా.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... అంటూ మహిళలు పాడిన ప్రత్యేక పాటలతో ఊరువాడలు మారుమోగాయి. తొమ్మిది రోజుల పాటు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ వేడుకలను రోజుకో పేరుతో తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి సంబరాలు నిర్వహిస్తారు. రోజుకో రకమైన నైవేద్యం సమర్పిస్తారు. ఓవైపు బతుకమ్మ సంబరాలు, మరోవైపు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో ఊరు వాడలన్నీ పండుగ వాతావరణంతో కలలాడుతున్నాయి...







- సూర్య ఫోటోగ్రాఫర్. పెద్దపల్లి

## .మున్నూరు కాపు గర్జన సన్నాహక సమావేశం

సూర్య-పెద్దపల్లి రూరల్



మున్నూరు కాపు గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం పెద్దపల్లి లోని సిరి ఫంక్షన్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంకు పెద్దపెల్లి జిల్లాలోని 14 మండలాలకు సంబంధించిన మున్నూరు కాపు సంఘం గ్రామ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కుల పెద్దలు రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి నాయకులు హాజరయ్యారు. మున్నూరు కాపు గర్జన కి సంబంధించిన విధివిధానాల పైన అందరి అభిప్రాయాలను తీసుకోని, అందరి అభిప్రాయాల మేరకు గర్జన సమావేశం తదుపరి ప్రకటిస్తామని తెలిపారు. కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సూచనలతో కార్యాచరణ, మున్నూరు కాపు బిడ్డను ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో మున్నూరు కాపు బిడ్డలను పెద్ద సంఖ్యలో గెలిపించుకోవాలని కోరారు. పటేల్ అనే పేరును ప్రతి ఒక్కరు ఆధార్ కార్డులో చేర్చుకోవాలని ఉద్దేశంతో ఈ గర్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## రికార్డుల ప్రకారం బస్ షెల్టర్ నిర్మాణం

- మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

సూర్య మెట్‌పల్లి:-



మున్సిపల్‌లో ఉన్న రికార్డుల ప్రకారం బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. బస్ షెల్టర్ నిర్మాణం విషయంలో గొడవలు జరుగుతున్న దృష్ట్యా బిజెపి కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ తో కలిసి పాత బస్టాండ్ వద్ద కోరుట్ల రోడ్ లో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బస్ షెల్టర్ నిర్మాణం కోసం మున్సిపల్ సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే కు సుఖేందర్ గౌడ్ గుర్తు చేశారు. మున్సిపల్ తీర్మానం ప్రకారం బస్ షెల్టర్ నిర్మాణం జరిగేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఆయన వెంట బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బీజేవైఎం కార్యవర్గ సభ్యులు దోనికేలా నవీన్, అరిగేలా రాకేష్, తోకల సత్యనారాయణ, బొడ్ల నరేష్ పాల్గొన్నారు.

## సరస్వతి కళ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ అవార్డు

సూర్య 8 ఇంక్లైన్ కాలనీ



తిరుపతిలో సరస్వతి కళ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 8వ కాలనీ కళాకారులు ఆరెల్లి మల్లేశం వారి సతిమని ఆరెల్లి లక్ష్మికళ సీతారామల వేశాధారణలో తెలంగాణ ప్రాంతాంలోనే వారు వేయడం వల్ల వారికి జాతీయ అవార్డు పురస్కారం అందుకున్నారు. వారితో పటు లక్ష్మణుడు పాత్రలో లక్కారం రవి కుడా అవార్డు తీసుకున్నారు. ఈ అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ ఈ అవార్డు ఇచ్చిన కళ ఆర్ట్స్ వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## .టి.జి.ఎస్.ఆర్టీసీ లాజిస్టిక్స్ సేవలను వినియోగించుకోవాలి

- కరీంనగర్ రీజినల్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామారావు

సూర్య కోరుట్ల టౌన్



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా టి.జి.ఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్(కార్గో) సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని లాజిస్టిక్స్ మేనేజర్ రామారావు, సేల్స్ టీం రాజు ఒక ప్రకటనలో తెలిపారు.జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, రాయికల్, ధర్మపురి, తుంగూర్, వెల్గటూర్, కొడిమ్యాల,మేడిపల్లి,కథలాపూర్,రుద్రంగి గల ప్రాంతాలలోని చిరు వ్యాపారస్తులు మరియు వర్తక వాణిజ్య వ్యాపారస్తులు కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే ఈ సర్వీస్ ద్వారా మీ యొక్క వస్తువులను వేగంగా భద్రంగా అతి తక్కువ ఖర్చుతో చేరవేయబ డునని తెలిపారు. జగిత్యాల- సుధాకర్-9849755405,కోరుట్ల-9154298572,రమేష్ మెట్పల్లి-9154 298574,ఉపేందర్ మరిన్ని వివరాలకై తెలిపిన సంబంధిత కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లను సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్



అహింస, సత్యం మార్గాలను ఈ ప్రపంచంలో ప్రసిద్ధం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాల్వ శ్రీరాంపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తాహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డిటి గర్రెపల్లి శంకర్, సిబ్బంది, పాల్గొన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాదాసి సతీష్, పోశాల సదానందం, పొట్యాల మొండయ్య, బంగారు రమేష్, శ్రీపతి మొగిలయ్య గౌడ్, సబ్బని రాజమల్లు, ఎనగంటి రవి, జిన్న రామచంద్రారెడ్డి, కాల్వల శ్యామ్, ద్యాగేటి రామచంద్రం, గోలి రమణయ్య, సంపత్, కుమార్, రాజు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

సూర్య - సుల్తానాబాద్



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పూల పండుగ ఎంగిలిపూల బతుకమ్మ పండుగను బుధవారం మహిళలు, చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు.తీరొక్క పూలతో రంగు రంగులతో అలంకరించిన బతుకమ్మలను పేర్చి లక్ష్మీదేవి గౌరమ్మ ను పూజించి ఆడుతూ పాడారు. మహిళలు, చిన్నారులు డిజే పాటలతో, కొలాటాలతో ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. బతుకమ్మ లను నెత్తిన ఎత్తుకున్న చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పట్టణంలోని 10 వ వార్డు గాంధీనగర్ లో వార్డు కౌన్సిలర్ అనుమాల అరుణ బాపూరావు ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే ఎనలేని కృషి

- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

సూర్య కాల్వ శ్రీరాంపూర్



గ్రామాల అభివృద్ధికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఎనలేని కృషి చేస్తున్నారని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపాగోని సారయ్య గౌడ్ అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆశన్నపల్లి గ్రామం నుంచి మంగపేట వాగు వరకు వెళ్లే రహదారికి రూ 2 లక్షల నిధులు, అంకంపల్లి నుంచి దామన్నపల్లి వరకు రూ 2 లక్షల నిధులతో చేపట్టే రహదారుల మరమ్మతుల కు మాజీ ఎంపీపీ గోపాగోని సారయ్య గౌడ్ స్థానిక నాయకుల తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపాగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పనిచేస్తున్నారన్నారు.రహదారుల మరమతులకు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మండలానికి పది లక్షలు నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. రహదారుల మరమ్మతుల కోసం రూ పది లక్షలు కేటాయించిన ఎమ్మెల్యే విజయ రమణారావు కు మండల ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజన వేన సదయ్య, మంద వెంకన్న, మాదసి సతీష, రామిడి తిరుపతిరెడ్డి, మొగిలి సదానందం,గాజుల మోహన్, మల్లారెడ్డి, శ్రీనివాస్, రమేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

సూర్య కాల్వ శ్రీరాంపూర్



మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దామని కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహాన్నికి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతు ందన్నారు.యవత గాంధీని స్ఫూర్తిదాయకంగా తీసుకుని బాపూజీ అడు గుల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అహింసా మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం

- మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్

సూర్య కాల్వ శ్రీరాంపూర్



గాంధీజీ అవలంబించిన అహింసా, సత్యం ,ధర్మం, సహనం మార్గాల ద్వారానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి, అలాగే సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ,గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లను శాలువాలతో సన్మానించారు. గాంధీజీ హింస మార్గాన్ని వదిలి అహింస మార్గం ద్వారా స్వతంత్రాన్ని తీసుకొచ్చి భారతదేశము స్వచ్ఛత అంటే గాంధీజీ, గాంధీజీ అంటేనే స్వచ్ఛత అనే మార్గంలో నడిపించినటువంటి మహనీయుల అడుగుజాడల్లో యువత నడవాలని కోరారు.

## గాంధీ, శాస్త్రి జయంతిలను ఘనంగా నిర్వహించిన బిజెపి మంథని పట్టణ శాఖ

సూర్య మంథని

స్వాతంత్ర సమరయోధుడు అహింసావ్వాది మహాత్మా గాంధీ జయంతి మరియు భారతదేశ దివంగత మాజీ ప్రధానమంత్రి, జై జవాన్ జై కిసాన్ అంటూ దేశ ప్రజలకు నినాదం ఇచ్చిన మహనీయుడు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ని ఘనంగా భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ శాఖ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డ్ మెంబర్ బోగోజు శ్రీనివాస్, మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, రామగిరి మండల ఇన్చార్జి చిలువేరు సతీష్ ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్ల సాగర్, బూత్ అధ్యక్షులు బొల్లంపల్లి లక్ష్మణ్, షరీఫుద్దీన్, వొజ్జల మురళీకృష్ణ వొడ్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంగిలి పూల బతుకమ్మలతో పులకించిన

# సిరిసిల్ల మానేరు తీరం

**సూర్య, సిరిసిల్ల టౌన్**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచే బతుకమ్మ వేడుకలు నేటి నుండి రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ పండుగను అశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుంచి మొదలుకొని తొమ్మిది రోజులపాటు ఆడపడుచులంతా కలిసి వైభవంగా జరుపుకునే బతుకమ్మ వేడుకలు ఘనంగా మొదలయ్యాయి.తెలంగాణలో పూల పండుగ వచ్చేసింది ఆడపడుచులు అందంగా పేర్చిన బతుకమ్మను తొమ్మిది రోజులపాటు పూజించి సాగనంపే వేడుక నేటి నుండి ప్రారంభమైంది. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలు నేటి నుండి ఘనంగా జరుపుకునేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా మహిళలు సిద్ధమయ్యారు.ప్రకృతిని పరవశింపజేసే పూలను కొలిచే సాంప్రదాయం ప్రపంచంలో మరెక్కడా లేకుండా తెలంగాణలో రంగురంగుల పూలతో బతుకమ్మలను ఆరాధించడం మన అనావైద్యం బతుకమ్మ వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు మహిళలు పోటీ పడనున్నారు. ఇంటిల్లిపాది కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి రంగురంగుల పూలతో బతుకమ్మను శిఖరాగ్రం వరకు పేర్చారు.మరోవైపు గౌరమ్మని తయారుచేసి పూజించారు.ఈరోజు పేర్చే బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అని పిలుస్తారు.అందంగా పేర్చిన చిన్న బతుకమ్మను ఊరువాడ వీధి వీధుల్లో చౌరస్తాల వద్ద పెట్టి బతుకమ్మ ఆటపాటలతో మారుమ్రోగించారు. అత్యంత ఉత్సాహంగా మహిళలు ఈ బతుకమ్మ వేడుకల్లో నిమగ్నమయ్యారు.ఇదిలా ఉండగా బతుకమ్మ వేడుకల సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గం వార్డులలో లైటింగ్ ఏర్పాటు చేశారు మరోవైపు సిరిసిల్ల బతుకమ్మ కాటు వద్ద టవర్ లైట్లను ఏర్పాటు చేశారు.డిజె సౌండ్ల మధ్య బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభం కాగా మొదటి రోజు సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ జనసంద్రమైనది.









## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య, తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గాంధీ జయంతి ఘనంగా వేడుకలు నిర్వహించారు.తంగళ్ళపల్లి మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, పలువురు నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తంగళ్ళపల్లి గ్రామపంచాయతీ, పద్మ నగర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికులను ఘనంగా సత్కరించారు.వారికి సరుకులను అందజేశారు.



## కేటీఆర్ కాన్వాయ్‌పై దాడిని నిరసిస్తూ బిఆర్ఎస్ వి నిరసన

**సూర్య, సిరిసిల్ల టౌన్**

కాంగ్రెస్ వారసులమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ గుండాలు కేటీఆర్ కాన్వాయ్ పై దాడి చేయడాన్ని నిరసిస్తూ సిరిసిల్ల మహాత్మా గాంధీ విగ్రహం ముందు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు నిరసన వ్యక్తం చేశారు.హైదరాబాద్ లో హైడ్రా బాధితులను పరామర్శించడానికి వెళ్లిన హరీష్ రావు,కేటీఆర్ పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాన్ని నిరసిస్తూ సిరిసిల్ల బీఆర్ఎస్వీ నాయకులు నల్ల రిబ్బన్స్ ధరించి మాత్మ గాంధీ సాక్షిగా నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సప్పని హరీష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చినప్పటి నుండి ప్రతిపక్షాల మీద దాడులు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు.హైడ్రా బాధితులను పరామర్శించడానికి వెళ్లిన హరీష్ రావు,కేటీఆర్ కాన్వాయిలపై వరుస దాడులు చేయడం హేయమైనచర్య అని అన్నారు.ప్రత్యక్ష దాడులకు దిగడం మొదలు పెడితే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా నియోజకవర్గంలో తిరగ కుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు షేక్ సికిందర్,అశోక్, వలబోజు వెంకటరమణ,నిఖిల్,సాయి,హరీష్ ఉన్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

**సూర్య, సిరిసిల్ల టౌన్**



డీఎస్సీ 2024 పరీక్షకు హాజరైన అభ్యర్థుల నుండి 1: 3 నిష్పత్తిలో ఎంపిక చేయబడిన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ బుధవారం రోజున సిరిసిల్లలో ప్రారంభమైంది.రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా డీఎస్సీ 2024 పరీక్షకు హాజరై అర్హత సాధించిన అభ్యర్థుల నుండి 1: 3 నిష్పత్తిలో ఎంపిక చేయబడిన అభ్యర్థుల సర్టిఫికెట్లను సిరిసిల్ల ప్రభుత్వ హైస్కూల్లో పరిశీలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 450 మంది అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకోనున్నారు.వీరి నుండి 152 మందిని రోస్టర్ పద్ధతి ద్వారా ఎంపిక చేయనున్నారు.ఈ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతుండగా ఐదు కౌంటర్లు ఏర్పాటుచేసి వెరిఫికేషన్ కొనసాగిస్తున్నారు.నేటి నుండి ఈనెల 5 వరకు ఉదయం10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కొనసాగుతుందని అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇద్దరి గెజిటెడ్ సంతకంతో రావాలని పరీక్షల నిర్వాహకులు వెంకటేశ్వర్ రావు తెలిపారు.

# బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలి

**- గ్రామాల్లో అన్నీ విధాలా వసతులకు చర్యలు**

**- నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్**

**సూర్య,ఇల్లంతకుంట.**

ఎక్కడైనా దేవుళ్లను పూలతో పూజించడానికి పూలను వినియోగిస్తే, తెలంగాణ లో పూలను దేవతగా భావించి తీరొక్క పూలను సేకరించి ఎంగిలి పూల బతుకమ్మ తో వేడుకలు ఆరంభం అయ్యే సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అనంతగిరి వినయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పూలనే దేవతగా భావించి తీరొక్క రంగుల పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి గౌరమ్మను పెట్టి భక్తి శ్రద్ధలతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ప్రజల కష్ట,సుఖాలను పాట రూపంలో పాడుతూ బతుకమ్మ ఆటలాడతారన్నారు.మహిళలంతా ఈ పండుగను బికుల%శీ%,మతం, ప్రాంతం, పని తేడా లేకుండాబి బిమహిళలందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ గా మొదలై చివరి రోజున సద్దుల బతుకమ్మగా అంబరాన్ని అంటే సంబరాలతో అంగరంగ వైభవంగాబి బినిర్వహి చుకుంటారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర పండుగగా బతుకమ్మ పండగను నిర్వహించుకుంటున్న ఈ శుభ సందర్భంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



సత్యనారాయణ ఆదేశాల మేరకు గ్రామాలలో ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పకడ్బ%శీ%దిగా అన్ని రకాల ఏర్పాట్లు చేసి బతుకమ్మ పండగను ప్రజలందరూ ఘనంగా నిర్వహించుకునేలా చూడాలని అధికారులను కోరారు.అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు మండల అధికారులతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు పర్యవేక్షించాలని కోరారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**- స్వచ్ఛత కార్యక్రమం ముగింపు,ఉపాధి హామీ పథక కొనసాగిన గ్రామ సభలు**

**సూర్య, ఇల్లంతకుంట.**

గాంధీ జయంతి వేడుకలను మండలం లోని అన్నీ గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో గ్రామాల ప్రత్యేక అధికారుల తన గాంధీ చిత్ర పటాలను ఏర్పాటు చేసి, మండల కేంద్ర%శీ% లో వున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బుధవారం మండలం లోని అన్నీ పంచాయతీ కార్యాలయ అవరణాల్లో గ్రామ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన కొనసాగిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో కొనసాగిన పనులను, 2025-26 సంవత్సరంకు గాను కూలీలతో చేపట్టబోయే పనులను గ్రామసభలో గుర్తించి వాటి అంచనాలకు ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.అనంతరం ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ 2006 సంవత్సరం అక్టోబర్ 2న ప్రారంభమైన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తో కూలీలకు గ్రామంలోనే పనులు కల్పిస్తూ, గ్రామాలను అభివృద్ధికి బాటలు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకంను సద్వినియోగం చేసుకుంటూ, గాంధీజీ కలలు గన్నా గ్రామ స్వరాజ్యంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని కోరారు.ఈ సమావే శంలో ఎంపిడిఓ శశికళ, ఎంపిఓ శ్రీనివాస్, ఏఇ లు రమేష్, అజాద్,ఎపిఓ చంద్రయ్య,గ్రామాల ప్రత్యే క అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,ప్రజలు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల వెంకటి,ప్రసాద్, మీడియా సెల్ కన్వీనర్ బెజ్జంకి శ్రీనివాస్, హన్మంతరెడ్డి, వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.